విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 14 ఆగస్టు 2025 8 పేజీలు

ఏలూరులో

అమలాపురంలో

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో

వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం

- కార్పొరేట్ కంపెనీల లూటీ నుంచి దేశాన్ని కాపాడండి
- ఏలూరులో మోదీ, ట్రంప్ దిష్టిబొమ్మల దగ్ధం
- రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో క్విట్ కార్పొరేట్స్ నిరసన

విశాలాంధ్ర-ఏలూరు/అమలాపురం : కేంద్రంలో మోదీ ప్రభుత్వం చేసుకుంటున్న విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో దేశ వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం జరుగు తున్నదని రైతు సంఘాలు, కార్మిక సంఘాల, రైతు కూలి సంఘాల, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా,కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు క్విట్ కార్పొరేట్స్ నిరసన కార్యక్రమాన్ని ఏలూరు, అమలాపురంలో నిర్వహించారు. ఏలూరు పాత బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రైతులు, కార్మికులు, రైతు కూలీలు, వ్యవసాయ కార్మికులు చేపట్టారు. బి.కె.యం.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఐఎఫ్‌టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి బద్దా వెంకట్రావు, రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాషా, అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కే గౌస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. లింగరాజు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహనరావు,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే మాట్లాడారు.ట్రంప్,మోదీ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను తీవ్రంగా వ్యతిరేకించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల మిగతా 2లో..

భూ వివాదాల నివారణకు

రీ-సర్వే కీలకం

- తోకాడలో రీ-సర్వే ఫైనల్ ఆర్వోఆర్ గ్రామ సభ
- తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - రాజానగరం : సుదీర్ఘ కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక భూ వివాదాల సమస్యలు పరిష్కరించి పూర్తి స్థాయిలో నివారించేందుకు రీ-సర్వే ఎంతో కీలకమని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. మండలంలోని తోకాడ గ్రామంలో బుధవారం జరిగిన రీ-సర్వే ఫైనల్ ఆర్వోఆర్ గ్రామ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ఆంధ్ర

ప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్ ఫేజ్-1లో భాగంగా ప్రభుత్వం జారీచేసిన 13వ నోటిఫికేషన్ ప్రకారం గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. దీనిలో భాగంగా రీ-సర్వే ప్రక్రియ భూహక్కులు స్పష్టతకు రావడం, భూవివాదాలు తగ్గడం, రికార్డుల ఖచ్చితత్వానికి దోహదం చేస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ విజయవంతానికి గ్రామ ప్రజలు, అధికారుల సమన్వయం అభినందనీయమన్నారు. సాంకేతిక పద్ధతులతో ఖచ్చితమైన భూ రికార్డులు సేకరించామని, ఇవి భవిష్యత్తులో భూ సమస్యల పరిష్కారానికి ఉపయోగపడతాయని మిగతా 2లో..

రానున్న రెండ్రోజుల్లో భారీ వర్షాలు

బొమ్మూరు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ఉత్తర ఆంధ్రప్రదేశ్ - దక్షిణ ఒడిశా తీరానికి సమీపంగా అల్పపీడనం ఏర్పడటంతో, ఆగస్టు 13 నుండి 14 వరకు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో అప్రమ

త్తంగా వ్యవహరిస్తు న్నట్లు, ఆమేరకు క్షేత్ర స్థాయిలో తగిన చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలియ చేశారు. బుధవారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, సిసిఎల్ఏ కమిషనర్ జి. జయలక్ష్మి అమరావతి నుంచి దృశ్య మాధ్యమం ద్వారా మిగతా 2లో..

అధికారులు అప్రమత్తంగా ఉండండి

కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు, మండల తహశీల్దారులకు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అప్రమత్తం చేసామని ఆయన తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యా క్షేత్రస్థాయిలో అధికారులంతా అందుబాటులో ఉండి రైతులను అప్రమత్తం చేసి వారికి తగు సూచనలు, సలహాలు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. కాకినాడ కలెక్టరేట్‌లో

కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. జిల్లాలో వర్షాల వలన ఎటువంటి ఇబ్బంది ఏర్పడినా రోడ్లు తెగినా, చెట్లు కూలినా, ట్రాఫిక్ ఇబ్బంది కలిగినా టోల్ ఫ్రీ నెంబర్, కంట్రోల్ రూమ్‌లో ఉన్న సిబ్బందికి ఫోన్ చేసి వెంటనే సమాచారం తెలియజేయాలన్నారు. తుఫానుకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/అభ్యంతరాలను టెలిఫోన్ (ల్యాండ్ లైన్ నెం.0884 2356801)కి 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా తెలియజేయాలన్నారు.

మాదకద్రవ్యాలను అరికట్టడం అందరి బాధ్యత

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: నషాముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు సి.ఆర్ రెడ్డి కాలేజీ గ్రౌండ్స్ లో జిల్లాయంత్రాంగం, ఎక్సైజ్ ఈగల్ టీం పోలీస్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి),ఎఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులు, తదితరులతో డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో మాదకద్రవ్యాల వ్యతిరేక మాస్ ప్రతిజ్ఞను ఏలూరు ఎమ్మెల్యే బడేటి

రాధాకృష్ణయ్య(చంటి) చేయించారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో,సే నోటు డ్రగ్స్ అనే నినాదాలతో కూడిన లోగోలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ మాదకద్రవ్యాలను అరికట్టడం అందరి బాధ్యతని పేర్కొన్నారు. సమాజానికి చేటుచేసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వినియోగం ఎక్కడైనా గుర్తిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావా లన్నారు. ఇందుకోసం రాష్ట్రస్థాయిలో 1972, నషా ముక్త్ భారత్ అభియాన్ టోల్ ఫ్రీ నెం. 14446, నాటుసారా నిరోధానికి 14405 నెంబర్లను ఏర్పాటు చేశారన్నారు. ఆ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటా రని పేర్కొన్నారు. జిల్లా మిగతా 2లో..

హైరిస్క్ గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ

మాతా, శిశు మరణాలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర- ఏలూరు : జిల్లాలో వైద్యులు, సిబ్బంది కారణంగా మాతా, శిశు మరణాలు సంభవిస్తే, సదరు వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా మాతా, శిశు మరణాల నియంత్రణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత ఏప్రిల్ నుండి జూన్ వరకు మూడు నెలల సమయంలో జిల్లాలో సంభవించిన మాతా, శిశు మరణాలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏ తల్లీ జన్మనిస్తూ మరణించకూడదు, ఏ బిడ్డ జన్మిస్తూ మరణించకూడదనే లక్ష్యంతో వైద్యాధికారులు పనిచేయాలన్నారు. గత ఏప్రిల్ నుండి జూన్ వరకు మూడు నెలల కాలంలో జిల్లాలో 3 మాతా మరణాలు, 54 శిశు మరణాలు సంభవించాయని, వీటిపై సమగ్ర విచారణ జరిపి మిగతా 2లో..

ప్రతిపక్షాలు సలాం కొట్టేలా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-కైకలూరు: ప్రతిపక్షాలు సైతం సలాం కొట్టేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ అమలు చేసిన సందర్భంగా రైతులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కైకలూరులో 300 ట్రాక్టర్లతో కనీవినీ

ఎరుగని రీతిలో భారీ ర్యాలీతో డాక్టర్ కామినేని శ్రీనివాస్ సారధ్యంలో కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నుంచి కైకలూరు మార్కెట్ యార్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ అన్ని రంగాల వారి మెప్పు పొందుతున్న కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదన్నారు. ప్రతిపక్షాలు సైతం సలాం కొట్టేలా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ర్యాలీలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్‌రావు, నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసి పదవీ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం అగ్రికల్చర్ మార్కెట్ యార్డు నూతన కమిటీ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టింది. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు,

నియోజకవర్గ ఇన్‌చార్జి తోట సీతారామలక్ష్మి, ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, జిల్లా బిజెపి అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, కూటమి నాయకులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ఏఎంసి చైర్ పర్సన్‌గా కలిదిండి సుజాత, వైస్ చైర్మన్‌గా బండి రమేష్, డైరెక్టర్లు పదవి బాధ్యతలు చేపట్టారు. కార్యక్ర మంలో టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వేంద్ర శ్రీనివాస్, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, బిజెపి, టిడిపి, జనసేన, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర - కలిదిండి: దేశభక్తిని పెంపొందించే హర్ ఘర్ తిరంగా ర్యాలీలో అందరూ భాగస్వాములు కావాలని టీడీపీ మండల అధ్యక్షులు పోకల జోగిరాజు, మాజీ ఏఎంసి చైర్మన్ వల్లభనేని శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక

మార్కెట్ యార్డు వద్ద విద్యార్థినీ విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత దేశ సమైక్యతను కాపాడే విధంగా కలసికట్టుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ దేశాన్ని ఉన్నత స్థితిలో ఉంచాలని అన్నారు. ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా జాతీయ పతాకాన్ని ప్రతి భారతీయుడు ఇంటిపై ఎగరవేసి జాతీయ జెండా ఔన్నత్యాన్ని, దేశభక్తిని జాతీయ సమైక్యతను చాటాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి పి.బి.ఆర్. ప్రసాద్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్, ఏ.యమ్‌యస్ సిబ్బంది,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక దృష్టి (1వ పేజీ తరువాయి)

నివేదిక అందించాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు.

రక్తహీనత, పౌష్టికాహార లోపం, వివిధ ఆరోగ్య సమస్యల కారణంగా మాతా, శిశు మరణాలు సంభవిస్తుంటాయని, అలా జరగకుండా మహిళ గర్భందాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యేవరకు ప్రతి ఆశా, ఆరోగ్యకార్యకర్త, హెల్త్ సూపర్ వైజర్ నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ఆరోగ్య వివరాలు సేకరించాలన్నారు. సమావేశంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ సతీష్ కుమార్, డిఎంహెచ్ఓ డాక్టర్ పి. జె. అమృతం, ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజీవ్, ఐసిడిఎస్ పిడి పి.శారద, పలు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, పలువురు మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

అందరి బాధ్యత (1వ పేజీ తరువాయి)

ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ ఒక దేశంపై మరొక దేశం యుద్ధం చేయదమంటే గతంలో ఆయుధ సంపత్తిని ఉపయోగించే వారని, రానురాను ఎదుటి దేశాల ఎత్తుగడలు ఆ దేశ భవిష్యత్తుకు పునాది అయిన యువతను మాదక ద్రవ్యాలకు అలవాటు చేస్తే ఆ దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని గ్రహించి పాకిస్తాన్‌లాంటి దేశాలు పంజాబ్ రాష్ట్రాలకు మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తూ యువతకు మాదకద్రవ్యాలు అలవాటు చేస్తున్నాయన్నారు. మాదక ద్రవ్యాలను సేవించడం వలన సమాజానికి చేటు కలిగేలా యువత వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటూ మాదక ద్రవ్యాలకు అలవాటు పడి శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం వలన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వలన ఒకవ్యక్తికే కాకుండా ఆ కుటుంబం, సమాజానికి చేటు తెస్తుందని పేర్కొన్నారు. అటువంటి డ్రగ్స్ జోలికి వెళ్లకుండా యువత బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. దేశ భవిష్యత్తుకు ఆధారమైన యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,డ్రగ్స్ వలన కలిగే అనర్ధాలను గురించి వివరించి మాదకద్రవ్యాల రహిత జిల్లా గా తయారు చేయుట కొరకు విద్యార్థిని విద్యార్థులు పాటుపడాలని హితవుపలికారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు,డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఏలూరు డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండు రంగారావు, ఈగల్ టీం ఆర్ఎస్ఐ ఉదయ భాస్కర్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎడి బి. రామ్ కుమార్, సెట్ వెల్ సిఇఒ కె.ప్రభాకరరావు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి ఎం. ముక్కంటి, పలువురు ఎస్ఐ లు,జిల్లా అధికారులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

భారీ వర్షాలు (1వ పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ లకు ముందస్తు చర్యలు పై సూచనలు చేశారు. స్థానిక కలెక్టరేట్ దృశ్య మాధ్యమ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బొమ్మూరు కలెక్టరేట్‌లో, రెండు డివిజన్ మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. బొమ్మూరు కలెక్టరేట్‌లో జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్: 8977935611 ద్వారా మూడు షిఫ్ట్ ల్లో సిబ్బందిని నియమించి అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు తెలియ చేశారు.

తీవ్ర నష్టం (1వ పేజీ తరువాయి)

వలన భారత వ్యవసాయ రంగానికి తీవ్ర ప్రమాదం ఏర్పడిందన్నారు.గతంలో గాట్, డంకెల్,ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందాలు వలే ఈ ఒప్పందాలు జరుగుతున్నా యన్నారు.ఈ ఒప్పందాల వల్ల కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూరతాయన్నారు.యంత్రాలు అమ్ముకోవటా నికి, వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ చేసుకోవటానికి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడతాయన్నారు. 10 సంవత్సరాల నాటి ట్రాక్టర్ లను రద్దు చేయాలని, వాటి స్థానంలో కొత్త ట్రాక్టర్ లు కొనుగోలు చేయాలని రైతులను ఆదేశించే విధానాలు దుర్మార్గమని అన్నారు. వాణిజ్య ఒప్పందాలు వ్యవసాయానికి, రైతులకు వినాశకరంగా ఉండకూడదని హితవు పలికారు. ట్రంప్ సుంకాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అన్ని పంటలకు మద్దతు ధరలు కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు రుణాలు రద్దు చేయాలని కోరారు. కార్మికులకు నష్టం చేకూర్చే కార్మిక చట్టాల మార్పును మోదీ ప్రభుత్వం విరమించుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్విట్ కార్పొరేట్ నిరసన సందర్భంగా మోదీ,ట్రంప్‌ల దిష్టిబొమ్మలను దగ్గం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాలు, రైతుకూలీ సంఘాలు, కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు కట్టా భాస్కర రావు, కోన శ్రీనివాసరావు, ముప్పిడి రాజరత్నం, ఎం.రవి, పుప్పాల కన్నబాబు, ఏ. అప్పలరాజు, గడసాల రాంబాబు, ముంగం అప్పారావు, ఎస్.కె. మున్ని, ఎస్ జోగయ్య, డి.లక్ష్మణమూర్తి, కడుపు కన్నయ్య,చల్లా శ్రీను, నౌడు నెహ్రూ బాబు, గౌడ్ రంగబాబు, ఎస్వీ సుబ్బారావు, సుబ్రహ్మణ్యశర్మ, ఎస్.బాబు ప్రసాద్, చంద్రశేఖర్, బి వర్మ, పంపన రవికుమార్, దొంత కృష్ణ, టి.ప్రసాద్ రావు, వివిఎస్ ప్రసాద్, నారపల్లి రమణారావు, కోటేశ్వరరావు, వెజ్జు శ్రీరామచంద్రమూర్తి,సవలం రాంబాబు,దాడి రాముడు,టి విజయలక్ష్మి, బుగ్గల ప్రభాకరరావు, బి. రాము, డి. నూకరాజు, ఎస్. శ్రీనివాస్, ఎస్. సాయి, డి.ఈశ్వర్,, నారాయణ, దుర్గారావు, ఎం. సాయి, లోట్ల రమణ, నూకరాజు, ఏవీ రమణ, బి. మురళి, ఎం. శ్యామలరావు, ఈశ్వరరావు, ఆర్. సూరిబాబు, బి. బుజ్జి, ఎం. శివాజీ, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మోదీ, ట్రంప్ వాణిజ్య ఒప్పందాల కాపీలను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు కె. సత్తిబాబు, కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోదీ, ట్రంప్ ఒప్పందాలు భారత రైతాంగాన్ని కుదేలు చేస్తున్నాయని అన్నారు. నష్టదాయకమైన విధానాలను తక్షణం రద్దు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మోదీ రైతాంగానికి ఇచ్చిన హామీలైన వ్యవసాయానికి గిట్టుబాటు ధర, కనీస మద్దతు ధర చట్టాన్ని తక్షణం అమలు చేయాలని, పార్లమెంట్లో చట్టం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నాడు క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో తెల్లదొర్లకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, నేడు అదే స్ఫూర్తితో బిజెపి ప్రభుత్వం కొమ్ముకాస్తున్న కార్పొరేట్ కంపెనీలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు దేవ రాజేంద్ర ప్రసాద్, జి. దుర్గాప్రసాద్, పీతల రామచంద్రరావు, బుంగ సత్యనారాయణ, తాడి శ్రీరామ్మూర్తి, కె లక్ష్మణ్, దొమ్మేటి సాంబశివరావు, మట్టపర్తి సత్య ప్రసాద్, కుడిపూడి సత్యనారాయణ, కొప్పిశెట్టి బులిశెట్టెయ్య, జి. వెంకటరమణ, ఇళ్ల ఏడుకొండలు, కామిశెట్టి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-లింగపాలెం: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో ముందెన్నడు లేని విధంగా రైతుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలుస్తున్నందుకు కృతజ్ఞతగా చింతలపూడి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

సేవలను అభినందిస్తూ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. లింగపాలెం ఎన్టీఆర్ విగ్రహం నుంచి ధర్మాజీగూడెం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లతో పాటు ఎడ్ల బళ్ళు, మోటార్ సైకిళ్లతో రైతులు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మాజీగూడెంలో జరిగిన విజయోత్సవ ర్యాలీ ప్రదర్శనను పురస్కరించుకొని ఎమ్మెల్యే ప్రసంగించారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రాజీ పడకుండా పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, మాజీ జెడ్పీటీసీ, సీనియర్ నాయకులు పెదబాబు, నందిగం బాబి, నూతనంగా నియమితులైన సహకార పరపతి సంఘం చైర్‌పర్సన్లు మోరంపూడి మల్లికార్జునరావు, గరిమెళ్ళ చలపతి, మందలపు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబును కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - నరసాపురం : ముఖ్యమంత్రి చంద్రబాబును తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజారామోహన్ నాయుడు, ముస్లిం మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, తెదేపా

జిల్లా కోశాధికారి భూపతి నరేశ్ మంగళవారం అమరావతిలో కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు కొవ్వలి తెలిపారు.

నషా ముక్తా భారత్ అభియాన్ పై అవగాహన

విశాలాంధ్ర- పాలకోడేరు : ఐసిడిఎస్ ప్రాజెక్టు, ఆకివీడు పరిధిలోని పాలకోడేరు సహకార జూనియర్ కళాశాల, జెడ్పీహైస్కూల్లో బుధవారం నషా ముక్త భారత్ అభియాన్ పై అవగాహన

కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మాదక ద్రవ్య రహిత సమాజం కోసం యువత తీసుకోవలసిన చర్యల గురించి, గంజాయి, మత్తు పదార్థాల వాడటం వల్ల జరిగే అనర్థాల గురించి సంబంధిత ఐసిడిఎస్ సిబ్బంది వివరించారు. పిల్లలందరు చదువుకునే వయసులో చక్కగా చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకోడేరు సబ్ ఇన్‌స్పెక్టర్ మంతెన రవి వర్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి. పార్వతి, కె. సూర్య కుమారి, జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కీలకం (1వ పేజీ తరువాయి)

తెలిపారు. ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 658 సర్వే నంబర్లకు 3410 ఎల్పిఎం డి ఎల్ ఆర్ పబ్లికేషన్ చేయగా, గ్రామ విస్తీర్ణం 4674.19 ఎకరాలు ఉందన్నారు. రీ-సర్వే అనంతరం 4654.969 ఎకరాలు నిర్ధారించబడ్డాయని తెలిపారు. ప్రభుత్వ భూమి సర్వే నంబర్లు 247 (341.65 ఎకరాలు) ఉండగా, రీ-సర్వే అనంతరం 341.052 ఎకరాలు ఖరారయ్యాయని స్పష్టం చేశారు.ప్రైవేట్ భూమి సర్వే నంబర్లు 415 (4332.54 ఎకరాలు) ఉండగా, రీ-సర్వే అనంతరం 4313.91 ఎకరాలు నమోదయ్యాయని చెప్పారు. మొత్తం ఖాతాలు 1938 నుండి 1924కు తగ్గాయని తెలిపారు. ఈ గ్రామ సభలో సర్వే అధికారి మోహన్ రావు, తహసీల్దార్ జి. అనంత లక్ష్మీ సత్యవతి దేవి, రీ సర్వే డిటి శాంతి, విఆర్వో చంద్ర, సర్పంచ్ వేగిశెట్టి వీర వెంకట చక్రధరరావు,ఎంపీటీసీ గండి వెంకట సుజాత, రెవెన్యూ, సర్వే, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధం కావాలి : కలెక్టర్

విశాలాంధ్ర -భీమవరం: ఆగస్టు 15న నిర్వహించబోయే జిల్లా స్థాయి స్వాతంత్ర్య వేడుకలకు సన్నద్ధం కావాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. 'హర్ ఘర్ తిరంగా' ప్రచా రంలో భాగంగా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ వద్ద బుధవారం కలెక్టర్ చదలవాడ సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు త్రివర్ణ పతాకంతో దిగిన సెల్ఫీలను 'హర్ ఘర్ తిరంగా వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ప్రధాని మోదీ ప్రారంభించిన హర్ ఘర్ తిరంగా ప్రచారం రెండేళ్లలో జాతీయ ఉద్యమంగా మారిందని పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ వరకు ప్రతీ ఒక్కరూ తమ ఇళ్ల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోలీసు గౌరవ వందనం, కవాతు, బందోబస్తు, ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు, ప్రజా ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాట్లు, ఆహ్వానం, స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి వివరాలను సిద్ధం చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమన్వయం చేసుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

స్వాతంత్ర్య వేడుకలు సీపీఐ శ్రేణులు ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - ఏలూరు: 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాలో సీపీఐ శ్రేణులు ఘనంగా జరపాలని పార్టీ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎందరో ప్రాణ త్యాగాలతో మరి ఎందరో జైలు జీవితాలు,నిర్బంధాలతో సాధించుకున్న భారత దేశ స్వాతంత్రాన్ని నేటి పాలకులు విచ్చిన్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ స్వాతంత్ర్య ఫలాలు సమస్త ప్రజలకు దక్కాలని సీపీఐ దేశ స్వాతంత్ర్య అనంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నదని వెంకటేశ్వరరావు తెలిపారు. ఏలూరులో సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్ పై శుక్రవారం ఉదయం గం.9:30లకు జాతీయ జెండా ఆవిష్క రణ కార్యక్రమం నిర్వహించనున్నట్టు బండి వెంకటేశ్వరరావు తెలిపారు. జాతీయజెండా ఆవిష్కరణ కార్యక్రమా నికి పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, హాజరు కావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలి

విశాలాంధ్ర- ముసునూరు: రైతులందరూ ప్రభుత్వాలు అందించే పథకాలను, రాయితీలను సద్వినియోగపరచుకొని లబ్ది పొందాలని మండల వ్యవసాయ అధికారి ఎ. చాముం డేశ్వరి ఆకాంక్షించారు. బుధవారం మండలంలోని వలసపల్లి, గుడిపాడు గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆమె రైతులతో ముఖా ముఖి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ది కొరకు రైతులు ఆధార్ సీడింగ్, ఎన్పిసిఐ మ్యాపింగ్,హౌస్ హోల్డ్ సర్వే చేయించుకునే విధానం వివరిం చారు. అర్హత కలిగి ఈ పథకం ద్వారా ఇంకా లబ్ది పొందని రైతులు ఈనెల 20వ తేదీ లోపు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి గ్రీవెన్సును సమర్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు,రైతు సేవా సిబ్బంది పద్మ,మండల పార్టీ ప్రెసిడెంట్ గద్దె రఘు,కొల్లి గంగ సత్యనారాయణ, నెరుసు సత్యనారాయణ పాల్గొన్నారు.

హోటల్ యజమానులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - భీమడోలు : జాతీయరహదారిని ఆనుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్న రెస్టారెంట్, హోటల్, దాబా యజమానులు నిబంధనలు పాటించాలని భీమడోలు సిఐ విల్సన్ అన్నారు. బుధవారం భీమడోలు సర్కిల్ కార్యా లయంలో ద్వారకాతిరుమల, భీమడోలు పోలీస్ స్టేషన్ల పరిధి ప్రాంతాల్లోని హోటళ్ల నిర్వాహకులతో సిఐ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హైవేపై ఉన్న వ్యాపారులు రోడ్డు సైతం కనబడేలా సీసీ కెమెరాలను అమర్చాలని, షాపులను రాత్రి సమయంలో 10.30గంటలకు మూసివేయాలని, అపరిచిత వ్యక్తులు, అనుమానితులు ఎవరైనా తారసపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పలు సూచనలు చేసారు. కార్యక్రమంలో భీమడోలు ఎస్ఐ సుధాకర్ పాల్గొన్నారు.

రోడ్డా? చెరువా?

ధర్మాజీగూడెంలోని ప్రధాన రహదారి దుస్థితి

విశాలాంధ్ర-లింగపాలెం: రోడ్డా? చెరువా? ఏలూరు-చింతలపూడి ప్రధాన రహదారిలో ధర్మాజీగూడెంలోని అక్షర నందన ప్రైవేటు పాఠశాల సమీపం లోని రోడ్డు దుస్థితి ఇది ఈ ప్రాంతంలోని ప్రధాన రహదారికి పెద్ద గొయ్యి పడటంతో ఈగోతిలో నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయంగా ఉంది. ఈ గోతిలో ఎప్పుడూ నీరు నిలవ ఉండి చెరువును తలపిస్తుంది.పెద్ద వర్షం పడినా,చిన్న వర్షం పడినా పెద్ద చెరువులా మారుతుంది. ఇక గోతిలో నిత్యం నీరు నిలవఉండి చిన్న చెరువులా ఉంటుంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయంగా ఉంది. రాత్రి సమయంలో ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇదే మార్గంలో గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలో రహదారికి పెద్ద గోతులు పడి రాకపోకలకు తీవ్ర అంతరాయంగా ఉంది. ఈ రెండు చోట్ల తాత్కాలికంగా మరమ్మతులు చేసి రాకపోక లకు ఇబ్బంది కలుగకుండా చేయవచ్చు. కానీ అధికారులు అటువంటి

చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ మార్గంలోని గోతు లలో వాహనాలు పడి అనేక ప్రమా దాలు జరుగుతున్నాయి. ప్రమాదాల వల్ల దెబ్బలు బారిన పడి అనేకమంది ప్రయాణికులు ఆసుపత్రి పాలవుతున్నారు. పరిస్థితిని పరిశీలించి ఉన్నతాధికారులైనా జోక్యం చేసుకొని ఈ రహదారులకు పడిన గోతు లను పూడ్చించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలి

విశాలాంధ్ర- ఏలూరు: కౌలు గుర్తింపు ఉన్న రైతులకు పంట రుణాలు బ్యాంకులో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ నీలాద్రికి ఏపీ కౌలు రైతు సంఘం,ప్రజాసంఘాల నాయకులు ఏలూరులో బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఏపీ కౌలు రైతు సంఘం (ఏకెఎస్) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం కౌలు రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి దొంతా కృష్ణ నాయకత్వంలో సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ను కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కౌలు రైతులు, సంఘాల నాయకులు బ్యాంకర్లతో కలిపి మండల స్థాయిలో సంయుక్త సమావేశాలు నిర్వహించాలని కోరారు. కౌలు గుర్తింపు కార్డులు ఉండి, వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులకు బ్యాంకుల నుంచి వ్యవసాయ ఇతర రుణాలు మంజూరు చేయాలని వారు లీడ్ బ్యాంక్ మేనేజర్ను కోరారు. భూ యజమాను

లకు రుణాలు ఇచ్చి, కౌలు రైతులకు రుణాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సరైంది కాదని వారు మేనేజర్ కు తెలిపారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ నీలాద్రి మాట్లాడుతూ కౌలు రైతులకు పంట రుణాలు బ్యాంకుల ద్వారా ఇచ్చేందుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఏ బ్యాంకులైనా రైతులకు రుణాలు ఇచ్చే సమయంలో ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.లీడ్ బ్యాంక్ మేనేజర్ను కలిసిన వారిలో ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు టెక్కలపాటి ప్రసాదరావు, బికేయంయు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే ఉన్నారు.

ర్యాగింగ్కు పాల్పడవద్దు

విశాలాంధ్ర -భీమవరం: ర్యాగింగ్కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మాదక ద్రవ్యాల ఊబిలోకి దిగవద్దని, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకుంటూ లక్ష్యాలను చేరుకోవాలని టూ టౌన్ ఎస్ఐ కె.రామారావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాలు పర్యవసానాలపై డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశా లలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ జూనియర్స్తో సీనియర్లు స్నేహ పూరితంగా మార్గదర్శకులుగా ఉండాల న్నారు. అనుమానిత లింక్స్ ఓపెన్ చెయ్యొద్దని, ఇతరులతో ఓటిపి, పిన్ నెంబర్ పంచుకోవద్దని ఆయన సూచించారు. అరచేతిలోకి విజ్ఞానం వచ్చేసిందని దాన్ని సద్వినియోగం చేసుకోవా లని, మంచి

స్నేహితులను, పుస్తకాలను సంపాదించు కోవాలని ఆయన సూచించారు. పోలీస్ కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకోవద్దని, యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని జాతి నిర్మాణంలో భాగం పంచుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అరవింద్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాం డెంట్ గాదిరాజు బాబు, యాంటీ ర్యాగింగ్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ జి.జి.రత్నం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.ప్రవీణ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కాళ్ళ : ఈనెల 19, 20 తేదీల్లో తణుకులో జరుగనున్న సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా సమితి 27వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు పిలుపునిచ్చారు.

మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఐ శ్రేణులు మండలంలోని కాళ్ళకూరు గ్రామంలో గడప గడపకు ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19న తణుకు పట్టణంలో జరుగనున్న ప్రజాప్రదర్శన, బహిరంగ సభలకు అధిక సంఖ్యలో సీపీఐ, ప్రజా సంఘాల శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ జిల్లా మహాసభల సందర్భంగా ఆగస్టు 19 న తణుకులో జరిగే ప్రజాప్రదర్శన, బహిరంగ సభ, 20న జరిగే ప్రతినిధుల సభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు దేగా ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు తదితరులు హాజరవుతున్నారన్నారు. పాలకులవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహాసభల వేదికగా విప్లవ శంఖం పూరిస్తామని ప్రజలంతా సమాయత్తం కావాలని కలిశెట్టి వెంక ట్రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలపు నాగేశ్వరరావు, పాముల అప్పారావు, చిట్టి పల్లి నరసింహం చిట్టి పల్లి, గండేటి పాండురంగారావు, గండేటి రమణ, పాముల సత్యవతి, చిట్టిపల్లి గౌరి, కారేపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉత్తరాల ఉద్యమం

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునః

ప్రారంభిస్తామని, పెండింగ్లో ఉన్న క్లైములను పరిష్కరిస్తామని, ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీ మేరకు, వెంటనే పెండింగ్ లో ఉన్న క్లైములను పరిష్కరించాలని కోరుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లకు ఉత్తరాల ఉద్యమం ద్వారా, తమ గళాన్ని భవన నిర్మాణ కార్మికులు వినిపిస్తున్నారు. ది తాడేపల్లిగూడెం ప్రాంతీయ తాపీ వడ్రంగి, సెంట్రింగ్, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ ద్వారా ఈ కార్యక్రమం జరుగుతోంది.

సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల: ఒంగోలు నగరంలో ఈనెల 23,24,25 తేదీల్లో జరిగే సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి గోలివే

బాలయేసు పిలుపునిచ్చారు. సీపీఐ ద్వారకాతిరుమల మండల కార్యాలయం వద్ద మహాసభల గోడపత్రికలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలయేసు మాట్లాడుతూ 23వ తేదీన భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని, పెద్ద సంఖ్యలో ద్వారకాతిరుమల మండలం నుంచి ఒంగోలులో జరగబోయే మహాసభలకు ఊరుకో బండి, కుటుంబానికి ఇద్దరు చొప్పున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తిమ్మాపురం కార్యదర్శి ఎడ్లపల్లి రమేష్, పెండ్లి భూషణం, చిన్ని కృష్ణ, ఏపూరి రత్తయ్య, ఏపూరి గిరి, ఎడ్లపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర -నూజివీడు: రైతుల అభ్యున్నతి, వ్యవసాయ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. రైతులకు ఉపయోగపడేలా వ్యవసాయ శాఖ పనిచేయాల న్నారు. మంత్రి మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంచేం దుకు, పంట ఉత్పాదకతను మెరుగుపరచేం దుకు, మార్కెట్ సౌకర్యాలను విస్తరించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొంది స్తున్నామని ఆయన పేర్కొన్నారు.

రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలే రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశామన్నారు. జిల్లాలో 1,60,968 మంది రైతులకు రూ.107.08 కోట్ల రూపాయలు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. పంటల పెట్టుబడి ఖర్చుల కోసం ఈ పథకం నగదు ఉపయోగపడ్డాయని రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆనందం వ్యక్తం చేయటం సంతోషంగా ఉందన్నారు. నూజివీడు నియోజకవర్గంలో 35,529 మంది రైతులకుగాను రూ.23.64 కోట్లు అన్నదాత సుఖీభవ నిధులు జమచేసామని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని మంత్రి పేర్కొన్నారు. అర్హత కలిగి అన్నదాత సుఖీభవ అందని రైతులు స్థానిక అగ్రికల్చర్ అధికారులను సంప్రదించి తమ ఇబ్బందులు తెలియజేయాలన్నారు.

ప్రకృతి వ్యవసాయం లక్ష్యం

రైతుసాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్ట్ అధికారి రాథోడ్ ప్రవీణ్

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల: ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్రంలోని 3.5 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకురావడమే లక్ష్యంగా రైతు సాధికార సంస్థ పనిచేస్తోందని రాష్ట్ర రైతు సేవాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్ట్ అధికారి రాథోడ్ ప్రవీణ్ చెప్పారు. ద్వారకాతిరుమల మండలం గుండుగొలను కుంట వద్ద ఉన్న బయో రిసోర్స్

సెంటర్ యూనిట్‌లో ఎన్‌టిఆర్, ఏలూరు,కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల నుండి వచ్చిన 50 మంది బయో రిసోర్స్ సెంటర్ యజమానులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాథోడ్ ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయంలో సాగు విస్తీర్ణాన్ని పెంచే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. సర్వ మానవాళికి ఆరోగ్యాన్ని అందించే ప్రకృతి వ్యవసాయం వైపు రైతులందరూ మొగ్గు చూపేలా వ్యవసాయశాఖాధికారులు కృషి చేయాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో ఏలూరు ప్రకృతి వ్యవ సాయం డిపిఎం వెంకటేష్, బయో రిసోర్స్ సెంటర్ యజమానులు గోపాల్ కృష్ణ, వెంకటరత్నాజీ, డి.పి.యం. యు.నుండి జతిన్ (కమ్యూనికేషన్ ఇంటర్న్), ఎస్.పి.యం.యు. బృందం సభ్యులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి అన్ని విధాల కృషి

విశాలాంధ్ర - నరసాపురం : పట్టణం లో పారిశుద్యం లోపించకుండా డ్రైనేజీలు అభివృద్ధి కి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధి పాత బజార్‌లో రూ.6.30లక్షలతో డ్రెయిన్ నిర్మాణ పనులకు బుధ వారం భూమి పూజ చేశారు. ఈ

సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ కాలువల శుభ్రత, నీటి నిల్వ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపటాకటమన్నారు. వర్షాకాలంలో మునిసిపల్ ప్రాంత ప్రజలకు కలిగే ఇబ్బందులను తగ్గించడం లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, కౌన్సిలర్ తోట అరుణ, ఆకన చంద్రశేఖర్, నిప్పులేటి తారక రామారావు, బందెల రవీంద్ర, గాది ఆదిబాబు, బొమ్మిడి కృష్ణమూర్తి, మాదం వాసు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులపై వేధింపులు-మున్సిపల్ జేఏసీ

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం మున్సి పల్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, హెల్త్ ఆఫీసర్ వేధింపుల నుంచి పారిశుధ్య కార్మికులకు విముక్తి కల్పించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిలారి మల్లేశ్వరరావు, ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.వాసుదేవరావు, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కొల్లాబత్తుల మహంకాళి కలెక్టర్ చదలవాడ నాగరాణికి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ జెఏసి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు బుధవారం కలెక్టర్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భీమవరం పురపాలక సంఘం ప్రజారోగ్య విభాగంలో పని చేస్తున్న పర్మినెంటు, ఆప్కాస్, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నిత్యం అధికారులు వేధిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఉదయం 4 గంటలకు ముందే మస్టరుకు రావాలని ఆది వారం సెలవు రోజున పనులు చేయా లని లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటా మని హెచ్చరిస్తున్నారని కలెక్టర్‌కు తెలిపారు. ఉదయం 5 గంటల నుండి మస్టరు వేసుకొని వారికి కేటాయించిన పనులు చేసుకుంటారని, మధ్యాహ్నం 2 గంటలకు మస్టరులు వేసుకుని అధికారులు చెప్పిన పనులు చేస్తుంటారని నాయకులు వివరించారు. ఆదివారం డివిజన్ కు 7గురు చొప్పున 70 మంది కార్మికులు

విధులు నిర్వహిస్తారని, జాతీయ సెలవులు, పండుగ సెలవు దినాల్లో ఉదయం పర్మినెంటు వర్కర్స్, అవుట్సోర్సింగ్ వర్కర్స్ పనిచేస్తారని సెలవు దినాల్లో మంత్రులు వచ్చినా, అత్యవసర పరిస్థితుల్లో అధికారుల ఆదేశాల మేరకు పనులు చేస్తుంటారని పేర్కొన్నారు. సెలవు దినాల్లో పని చేసినందుకు ఔట్ సోర్సింగ్ వర్కర్కు కు రాష్ట్రంలో అమలు అవుతున్న విధంగా జాతీయ, పండుగ దినాల్లో సెలవు యిప్పించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెఏసి నాయకులు నీలాపు శ్రీను, ఎం.ఆంజనేయులు, నీలాపు రాము, బంగారు వరలక్ష్మి, కొల్లాబత్తుల యోహాను, బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మానవతా సేవలు అభినందనీయం

విశాలాంధ్ర -భీమవరం: ప్రస్తుత తరుణంలో మానవీయతపై ఆలోచన చేసి ఆచరణలో అమలు చేస్తున్న మానవతా సంస్థ సేవలు అభినందనీయమని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో మానవతా సంస్థ రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేసిన శాంతి రథాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంబంధాలు తగ్గుతున్న ఈ రోజుల్లో అనాధ శవాలు, పేదల భౌతికకాయాలు అంతిమ యాత్రగా స్మశాన వాటికకు ఉచితంగా తీసుకెళ్లేందుకు ఆలోచన చేసి వాహనాన్ని కూడా ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. శాంతి రథం అవసరమైనవారు మానవతా సంస్థ చైర్మన్ 94943 38086, వైస్ చైర్మన్ 94901 04401, ఎగ్జిక్యూటివ్ మెంబర్ 92474 62667 సెల్ నంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఎల్‌డి ఎం.నాగేంద్ర ప్రసాద్, మానవత సంస్థ భీమవరం శాఖ చైర్మన్ బుద్దరాజు వెంకటపతిరాజు, అధ్యక్షుడు చింతలపాటి

రామకృష్ణరాజు, కో చైర్మన్ కారుమూరి నరసింహమూర్తి, కోశాధికారి గ్రంధి కుమార్ వెంకటేశ్వర ప్రసాద్, భూపతి సత్యనారాయణ రాజు, పెనుమత్స రామ్మోహన వర్మ, అల్లు శ్రీనివాస్, మానవతా సేవ సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో అంకాల గూడెం గ్రామానికి

చెందిన కె. దుర్గా నర్సింగ్ చదువుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతుందన్న విషయాన్ని తెలుసుకున్న కొయ్యలగూడెం రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదేటి సత్యనారాయణ ద్వారా 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆమె కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి ఆర్థిక స్తోమత లేక మధ్యలోనే వారి చదువులు నిలిపి వేస్తున్నారని అటువంటి వారికి ప్రోత్సాహాన్ని అందించడానికి స్వచ్ఛంద సేవా సంస్థలు ఎంతో ఉపయోగపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిరువూరి శ్రీనివాసరావు, కొనకళ్ళ రామచంద్రం, షేక్ బాషా, గిద్దే మోహన్ రావు, చోడి పిండి సుబ్రహ్మణ్యం, మద్దు గోపి, తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

చిల్లె రవికుమార్ S/o. చిల్లె బాబూరావు, డోర్‌నెం.13-29,చిల్లెవారిపాలెం(గ్రా),వల్లూరు (పో), ఆచంట (మం), ప॥గో॥జిల్లా, ప్రస్తుత నివాసం: **చిల్లె రవికుమార్ S/o. చిల్లె బాబూరావు,**శ్రీచైతన్య కళాశాల ఎదురుగా, చినఅమిరం (గ్రా), భీమవరం (మం), ప॥గో॥జిల్లా నేను **ది.02.08.2025** తేదీన నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.**K8538705** ను జిరాక్సు తీయు నిమిత్తం చినఅమిరం గ్రామంలోని మా ఇంటి నుంచి భీమవరం తాలూకా ఆఫీసు సెంటరుకు వెళ్తుండగా పడిపోయినది.

ఎంత వెదికినను దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన ఎడల అందు చేయగలరు.

సెల్ నెం. 90591 10547

పారిశుధ్య నిర్వహణకు పటిష్ట చర్యలు

రూ. 50 లక్షలతో 3 స్వీపింగ్ మిషన్లు కొనుగోలు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : నగర సుందరీకరణలో భాగంగా పారిశుధ్య నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ షేక్ నూర్జ హాన్ పెదబాబు చెప్పారు. ఇందు కోసం అవసరమైన పరికరాలు కొను

గోలు చేయడంతో పాటు నగరంలో చెత్త సేకరణకు అవసరమైన వాహనాలను ఆర్థిక సంఘం నిధులతో సమకూర్చుతున్నట్లు వివరించారు. 15వ ఆర్థిక సంఘం, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులు 51 లక్షలతో 3 టన్నుల సామర్థ్యం కలిగిన స్వీపింగ్ మిషన్ మరియు బిఓటి పద్ధతిలో వన్ టౌన్ చేపల మార్కెట్ ప్రాంతంలో నిర్మించిన స్వచ్ఛభారత్ పే అండ్ యుజ్ మరుగుదొడ్లను ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, మేయర్ షేక్ నూర్జహాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, టాయిలెట్స్ ను నిర్మించినట్టు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా స్థలం కేటాయిస్తూ అనుమతి ఇవ్వడంతో ప్రైవేట్ వ్యక్తి తన సొంత నిధులు సుమారు రూ.20 లక్షలతో ప్రజల అవసరార్థం వీటిని నిర్మించడం అభినందనీయమన్నారు. స్త్రీలకు, పురుషులకు వేరువేరుగా 11 టాయిలెట్స్ నిర్మాణంతో పాటు స్నానాలు చేయడానికి వేడి నీళ్ల సౌకర్యం కూడా కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎ.భాను ప్రతాప్, డిప్యూటీ మేయర్ పప్పు ఉమా మహేశ్వరరావు, పలువురు కార్పొరేటర్లు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్, పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఏలూరు : ఒంగోలు పట్టణంలో ఈ నెలలో నిర్వహించే సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య కార్యకర్తలను కోరారు. బుధవారం కుక్కునూరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. సీపీఐ నిరంతరం పేదల పక్షాన పోరాడుతుందన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సీపీఐ మాత్రమేనని అన్నారు. జనం..ఉద్యమం . పోరాటం..పరిష్కారం ఈ సూత్రాలే ధ్యేయంగా సీపీఐ పనిచేస్తుందని

తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుంచి రాష్ట్ర మహాసభలు ప్రారంభం కానున్నాయన్నారు. 3 రోజుల పాటు మహాసభలు జరుగుతాయని వెల్లడించారు. సభలకు కుక్కునూరు మండలం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు పరకా శ్యామల, జిల్లా సమితి సభ్యులు అయితా సురేష్ బాబు, సహాయ కార్యదర్శి కూరాకుల బాబూరావు పాల్గొన్నారు.

వంద ట్రాక్టర్లతో ర్యాలీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రైతుల కష్టాలు అర్థం చేసుకొని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయనున్నట్లు రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్

తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద నుండి 100 ట్రాక్టర్లతో మండల పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ట్రైకర్ చైర్మన్ శ్రీనివాస్ పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు వారి ఖాతాలలో నగదు జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి, పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, నియోజకవర్గ పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మానవతా సంస్థకు విరాళం అందజేత

విశాలాంధ్ర - దేవరపల్లి: దేవరపల్లి మానవతా సంస్థకు శాంతి రథం నిర్వహణ కోసం పల్లంట్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొయ్యలమూడి చినబాబు సుధారాణి దంపతులు బుధవారం మానవతా సంస్థకు రూ.50వేల విరాళాన్ని మానవతాసంస్థ సభ్యులు బల్ల సూర్యచక్రం కేశి రాజు రాజ కుమార్ బండి సూర్య ప్రకాష్ రావులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు కొయ్యలమూడి చినబాబు సుధారాణి దంపతులను మానతా సంస్థ సభ్యులు అభినందించారు.

షాపుల్లో తనిఖీ

విశాలాంధ్ర - తాళ్లపూడి: ప్లాస్టిక్ బాగ్స్, గ్లాసులు, ముఖ్యంగా తక్కువ మైక్రోన్స్ ప్లాస్టిక్‌ను వినియోగిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, తాళ్లపూడి, కుకునూరు సచివాలయం సిబ్బంది తాళ్లపూడి మెయిన్ రోడ్‌లో పలు దుకాణాల్లో తనిఖీ చేశారు. పల్చటి కవర్లు, గ్లాసులు, ఇతర ప్లాస్టిక్ వస్తువుల వాడకం నిలిపి వేయాలని హెచ్చరించారు. హెచ్చరికలు పట్టించుకోకుంటే రూ.5000 వేల ఫైన్ విధిస్తామని కుకునూరు కార్యదర్శి అనురాధ తెలిపారు. వ్యాపారులు నిబంధ నలు పాటించకుంటే చర్యలు కఠినంగా వుంటాయని అనురాధ తెలిపారు.

రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు

విశాలాంధ్ర - సీతా నగరం: రైతులకు అన్ని విధా లుగా సహాయ సహకారాలు అందిస్తాం అని సొసైటీలు నూతన త్రిసభ్య కమిటీ సభ్యులు తెలిపారు. మండలంలో మేజర్ పంచాయతీలు అయినా చినకొండేపూడి, రఘుదేవపురం, సీతానగరం, రామ చంద్రపురం, ముగ్గళ్ళ మొదలగు సొసైటీలకు కొత్తగా నియమితులు అయినా కమిటీతో పాటు ఛైర్మన్లు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. దీనిలో భాగంగా చినకొండేపూడి సొసైటీ ఛైర్మన్‌గా కాండ్రు శేఖర్, కమిటీ సభ్యులుగా పప్పుల సురేష్, పద్మనాభం, రఘుదేవపురం ఛైర్మన్‌గా కవల గంగాధరరావు, సీతానగరం ఛైర్మన్‌గా మట్టా వెంకటేశ్వరరావు కమిటీల సభ్యులతో పాటు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ జయ రామ లక్ష్మి, ఏ ఓ గౌరీ దేవి, సొసైటీల సి ఈ ఓలు సుబ్బరాజు, ప్రసాద్, ఎన్ లక్ష్మణ్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పరేడ్ గ్రౌండ్‌లో పారిశుద్ధ్య పనుల పరిశీలన

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శానిటేషన్ పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. వేడుకలలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తనీయకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. పరేడ్ గ్రౌండ్ వెలుపల డ్రెయిన్ల మరమ్మతుల కారణంగా ఏర్పడిన డెబ్రిస్‌ను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. ఆయన వెంట నగర ఆరోగ్యశాఖాధికారి వినూత్న, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వాసుపత్రులలో బార్బర్ పోస్టు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : ప్రభుత్వ ఆసుపత్రులలో బార్బర్ పోస్టు పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన ఒక వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ వైద్య ఆసుపత్రులలో రోగులకు వైద్య సేవలలో భాగంగా తప్పనిసరిగా క్షౌర సేవలు చేయడానికి బార్బర్ ఉండేవాడని, అయితే గవర్నమెంట్ ఆసుపత్రులలో కాలక్రమేణ ఈ పోస్టును తొలగించారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అసలే అంతంత మాత్రంగా ఉన్న నాయి బ్రాహ్మణ క్షవరవృత్తిదారులకు ఉపాధి అవకాశాలు దీనివలన మరింత దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు కొండంత అండగా ఉన్న తరుణంలో ప్రభుత్వ ఆసుపత్రులలో బార్బర్ పోస్టులు పునరుద్ధరించి, న్యాయం చేయాలని ఆయన కోరారు.

ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : మనం చేసే పనులు, కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోయేలా ఉండాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. సారంగధర మెట్టపై ఉన్న శ్రీ సారంగధేశ్వర స్వామి ఆలయానికి నూతనంగా నియమించబడిన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఛైర్మన్‌గా కెవీడీ ఎస్సీవి చౌదరి, డైరెక్టర్లుగా కొలచన వెంకట సూర్య నారాయణ, అజ్జరపు శ్యామలాదేవి, సూరంపూడి అప్పాజీ, పొన్నమాటి నాగమణి, దేగల మరియ్య, రేలంగి నాగేశ్వరరావు, కుమారి శాంతకుమారి, నూకల అచ్యుతరామయ్య, ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు వారి శుభకార్యాలు చేసుకునేందుకు వీలుగా ఒక కల్యాణ మండపాన్ని నిర్మించనున్నామని తెలిపారు. అందుకోసం తాము తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ. 2.50 లక్షలు ఇవ్వనున్నట్టు తెలిపారు. అలాగే సారంగ

దేశ్వర స్వామి ఆలయానికి నూతనంగా ఛైర్మన్ గా నియమితులైన సాయి కుటుంబం రూ. 9 లక్షలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గతంలో మాదిరిగా కాకుండా ఎండోమెంట్ కమిటీలను ముందుగానే వేయడం జరుగుతొందన్నారు. ఆలయ పరిరక్షణకు కృషి చేస్తూ భక్తులకు మంచి సేవలు అందించాలని ఆలయ నూతన కమిటీ సభ్యులకు సూచించారు. నగరంలో అన్ని సమస్యలు తీరుస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు వై శ్రీను మాట్లాడుతూ వైకాపా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రాజమహేంద్రవరంలోనే ముందుగా దేవాలయాలకు కమిటీలు చేయడం జరుగుతోందని, ఆలయాల పవిత్రతను కాపాడాల ఆయా కమిటీలకు పిలుపునిచ్చారు. నగర టీడీపీ అధ్యక్షులు మజ్జి రాంబాబు అధ్యక్షతన, 47వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ బేసరి చిన్ని పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దొండపాటి సత్యంబాబు, వర్రే శ్రీనివాసరావు, యిన్నమూరి దీపు, నల్లం శ్రీను, ఉప్పులూరి జానకి రామయ్య, మరుకుర్తి రవి యాదవ్, శెట్టి జగదీష్, జామి సత్యనారాయణ, నిమ్మలపూడి గోవింద్, మొకమాటి సత్యనారాయణ, దాస్యం ప్రసాద్, తురకల నిర్మల, పిల్లి శ్యామ్, కందికొండ అనంత్, కానేటి కృపామణి, సలాది ఆనంద్, బొర్రా చిన్ని, కవులూరి వెంకట రావు, చింతపల్లి నాని, మళ్ల వెంకట రాజు, గుడే రఘు నరేష్, దుత్తరపు గంగాధర్, చాపల చిన్న రాజు, కానేటి ప్రభు దాస్, మదీనా సాహెబ్, మహిళలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి, సొసైటీ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - దేవరపల్లి : రైతు సంక్షేమానికి సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని దేవరపల్లి సొసైటీ నూతన ఛైర్పర్సన్‌గా బాధ్య తలు స్వీకరించిన ఉప్పులూరు రామారావు అన్నారు. దేవరపల్లి సొసైటీ కార్యాలయంలో బుధవారం ఛైర్పర్సన్‌గా ఉప్పులూరి రామారావు పర్సన్‌గా కవల సీతారత్న సూర్యకుమారి తంగెళ్ళ శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ వద్ద జరిగిన సభకు సొసైటీ పర్సన్ ఇంచార్జ్ కే ఉషారాణి అధ్యత వహించారు. ఈ సభలో నూతన ఛైర్పర్సన్ ఉప్పులూరి రామా రావు మాట్లాడుతూ దేవరపల్లి సొసైటీకి వంద సంవత్సరాల చరిత్ర ఉందని సొసైటీని మరింత అభివృద్ధి చేసి రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. తనను సొసైటీ ఛైర్పర్సన్ గా నియమిం చటానికి కృషిచేసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్ది పాటి వెంకటరాజుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి స్థానిక కూటమి నాయ కులకు కృత జ్ఞతలు తెలిపారు. గోపాలపురం ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి రైతుల అభ్యున్నతికి కృషిచేసి సొసైటీకి మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు గోపాల పురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసేవారికి పార్టీలో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని అన్నారు. సొసైటీ కార్యదర్శి కల్లూరి వెంకట శ్రీని వాస శర్మ మాట్లాడుతూ సొసైటీ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు సొసైటీ ప్రగతిని వివరించారు. తెలుగు దేశం నాయకులు ఆండ్రు అనిల్ గన్నమని హరి కృష్ణ కొయ్యలమూడి చినబాబు కొయ్యలమూ డిసుధారాణి కొండపల్లి దొరయ్య కోటరు భీమ రాజు నందిగం శ్రీధర్ పిన్నమనే నవీన్ అన పర్తి వాసు కొయ్యలమూడి తాతారావు కాట్రగడ్డ శ్రీని వాస చౌదరి వెంకట సతీష్ చిలక రాజేష్ జనసేన నేతలు కంబాల సత్తిబాబు జాజిమొగ్గల శ్రీనివాస్ పసుపులేటి శివనాగప్రసాద్ దాసరి శేషారావు ఆకుల నాని మాధవరపు వెంకటేశ్వరరావుని వివిధ సొసైటీల అధ్యక్షులు ఆండ్రు అనిల్ కరు టూరి శ్రీరామ్మూర్తి ఎలమాటి భాస్కరరావు గన్నమనే గోపాలకృష్ణ కోడూరి వీర వెంకట రత్నం నూతనంగా నియమించబడిన పాలకవర్గాన్ని కూటమినేతలు నాయ కులు కార్యకర్తలు రైతులు అభిమానులు పాల్గొని ఘనంగా సత్కరించారు

బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇరువురు అరెస్టు

రూ.19 లక్షలు విలువ చేసే 18బైక్‌లు స్వాధీనం

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : వరస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముద్దాయిలను అరెస్టు చేసి, 19 లక్షల రూపాయలు విలువచేసే 18 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ (సెంట్రల్ జోన్) కె. రమేష్ బాబు చెప్పారు.బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ క్రమంలో పలు ప్రాంతాలలో బైక్ దొంగతనాలు చేస్తున్న ఇంటి సురేంద్ర, కామిరెడ్డి ఏసుబాబు అలియాస్ యేసులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 18 మోటారు సైకిళ్ళను రికవరీ చేసినట్లు చెప్పారు. వీటి విలువ 19 లక్షలు రూపాయలు ఉంటుందని చెప్పారు. ఆయా కేసులలో ప్రతిభ కనబరిచిన ప్రకాష్ నగర్ సిఐ ఆర్. ఎస్.కె. బాజిలాల్, ఎస్.ఐ జి. సతీష్, హెచ్.సి. వి.నాగరాజు, సిహెచ్. శ్రీనివాసరావు, క్రైమ్ పిసి కె.ప్రదీప్ కుమార్, ఎస్. వీరబాబు, వి.దుర్గా ప్రసాద్, వి. శివ ప్రసాద్ లను జిల్లా ఎస్.పి. డి.నరసింహ కిశోర్ అభినం దించి, రివార్డు ప్రకటించినట్లు చెప్పారు.

రేషన్ షాపులపై విజిలెన్స్ దాడులు

విశాలాంధ్ర - గోపాలపురం : రేషన్ షాపులపై బుధవారం విజిలెన్స్ దాడులు నిర్వహించగా స్థానిక గోపాలపురంలోని షాప్ నెంబర్ 2 యజమానిపై 6ఏ కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ మధుబాబు తెలిపారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సిఐ మధుబాబు మాట్లాడుతూ నిత్యవసర పంపిణీ సరుకుల విషయంలో రేషన్ షాపుల యజమానులు బాధ్యతగా వ్యవహరించి సరుకులు సక్రమంగా అందజేయాలని, అవకతవకలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గోపాలపురంలో షాప్‌నెంబర్ 2,4,5 షాపుల పై దాడులు నిర్వహించగా 4,5 నంబర్ షాపులలో సరుకులలో వ్యత్యాసములు లేవని తెలిపారు. కేవలం 2వ నెంబర్ షాపులో 6.5 కేజీల పంచదార అనగా 13 ప్యాకెట్లు ఎక్కువగా ఉన్నాయని అందువల్ల 6 ఏ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడులలో డిసిటీఓ నవీన్ కుమార్, గోపాలపురం సివిస్ డిప్యూటీ తాసిల్దార్ టీ దివాకర్ బాబు, కానిస్టేబుల్ లోవరాజు, వీఆర్వో లక్ష్మి షాపు యజమాని పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : స్థానిక శ్రీరామ్ నగర్‌లోని బి.వి.ఎమ్ హైస్కూల్‌లో సెంట్రల్ జోన్ శక్తి టీం ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న నేరాలపై అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.ఎం మురళీకృష్ణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, బాలికలపై జరిగే లైంగిక దాడులపై వారిలో విస్తృత అవగాహన కల్పించారు. మహిళలకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ గురించి, సైబర్ నేరాల గురించి, సోషల్ మీడియా కల్పించే నష్టాల గురించి, పోక్సో చట్టం, శక్తి యాప్ ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. మహిళలంతా శక్తి యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని, ఎవరికైనా ఎటువంటి ఆపద వచ్చినా, ఏ సమయంలో నైనా శక్తి యాప్ ద్వారా పోలీసు ల సహాయం కోరవచ్చు అని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ (మహిళా పి.ఎస్) శ్రీమతి కె. మంగాదేవి , సెంట్రల్ జోన్ శక్తి టీం ఇన్చార్జ్ ఎస్.ఐ రామకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో రైతే రాజు

- సూపర్ సిక్స్ సూపర్ హిట్
- రైతు సంబరాల్లో ఎమ్మెల్యే బండారు
- 200పైగా ట్రాక్టర్లతో రైతులుభారీ ర్యాలీ

విశాలాంధ్ర - రావులపాలెం : రైతే రాజు అనే నినాదాన్ని నిజం చేసేందుకు కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రైతు సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు తరలి రావడంతో పాటు 200 పైగా ట్రాక్టర్లుతో చొప్పెల్ల, నవాబు పేట, కొత్తూరు సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ ప్రదర్శన చేపట్టారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు ధాన్యాభిషేకం నిర్వహించారు. ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకంలో మొదటి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2320 కోట్లు రైతులు ఖాతాలో జమ చేసిందని తెలిపారు. కొత్తపేట నియోజక వర్గంలో 23,000 మంది రైతులకు సుమారుగా రూ.17కోట్లు జమ చేసిందని వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టి వెళ్లి పోయిన రూ.1600 కోట్లు కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత చెల్లించినట్లు తెలిపారు. వైసిపి హయాంలో పాడి రైతులకు ఒక్క గోకులం కూడా ఇవ్వలేదని, ఒక్క బరకం కానీ,కనీసం ఎండు గడ్డి కూడా ఇవ్వలేదని విమర్శించారు. కూటమి అధికారంలోకి రాగానే రైతులకు గోకులం షెడ్లు నిర్మించామన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి రైతుల ఖాతాలో రూ.20వేలు జమ చేస్తానని తెలిపి కేవలం రూ.7500 మాత్రమే జమ చేసి రైతులను మోసం చేశారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులు ఖాతాలో రూ.20వేలు జమ చేయడం జరుగుతుందన్నారు. జగన్ ప్రభుత్వంలో రూ.4వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులు అమూల్‌కి ధారా దత్తం చేశారని అయితే రైతులకు మేలు చేయకుండా అమూల్ చేతులెత్తేసింది అన్నారు. రైతులకు అన్ని విధాల మేలు చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కొత్తపల్లి వెంకటలక్ష్మి, చిలువూరి సతీష్ రాజు, పాలూరి సత్యానందం, ఈదాల సత్యనారాయణమూర్తి, సూరపారెడ్డి సత్య, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా బాలేపల్లి మురళీధర్

-అభినందించిన బోడ వెంకట్, పార్టీ నాయకులు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు, పిసిసి సభ్యుడు బాలేపల్లి మురళీధర్ మళ్లీ నియమితులయ్యారు. ఈ మేరకు పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి పంపిన నియామక పత్రాన్ని పిసిసి సభ్యుడు బోడ వెంకట్ చేతులమీదుగా అందచేసారు. ఈ సందర్భంగా రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో బోడ వెంకట్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఇబ్బందుల దృష్ట్యా పార్టీ కార్యకలాపాలకు బాలేపల్లి దూరమయ్యారని, మళ్లీ ఆయనను అధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందని, ఆయన సేవలు అవసరమని పార్టీ గుర్తించిందని తెలిపారు. సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు, పిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్ రాజా ఈ నియామకానికి కృషిచేసారని కృతజ్ఞతలు తెలిపారు. బాలేపల్లి మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ వస్తు న్నానని, తనను ప్రోత్సహించి మళ్లీ నగర అధ్యక్షుడిగా నియమించిన పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 2027లో గోదావరి పుష్కరాలు జరుగుతాయని ఈలోగా కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించి ప్రజా ప్రతినిధులతో పాలక మండలి ఏర్పాటు కావాల్సి ఉందన్నారు. అన్ని డివిజన్లకు ఇన్‌చార్జ్‌లను నియమించి ప్రజల సమస్యల పరిష్కారం దిశగా పోరాటం చేయడానికి సిద్ధమవుతున్నామని వెల్లడిరచారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్టి నవతారకేష్ ఆధ్వర్యంలో బాలేపల్లికి చిరు సత్కారం చేసారు. అనంతరం పిసిసి సభ్యుడు చింతాడ వెంకటేశ్వరరావు, నగర మహిళాధ్యక్షురాలు లీలావతి, పార్టీ నాయకులు ఇజ్జరౌతు సత్య నారాయణ, యాళ్ల మాచ రయ్య, జి.సత్తిబాబు, బండారు వెంకన్న, రామా నాయుడు, మొర్త అబ్బులు, రమేష్‌బాబు, రాజు, శెట్టి ప్రతాప్, మైథిలీ ఆయనను అభినందించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిఐఈఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - సామర్లకోట : ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారిణి శారద సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. అధ్యాపకుల ముఖ ఆధారిత హాజరు, టీచింగ్ డైరీ, టీచింగ్ నోట్సులు తనిఖీ నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఇంటర్మీడియట్ బోర్డు పాటిస్తున్న నియమ నిబంధనలు, సంస్కరణలు అవగాహన చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించడం, సిలబస్ పూర్తి చేయడం, పరీక్షలు సకాలంలో నిర్వహించడం చేయాలన్నారు. ఎడ్మిషన్ల శాతం పెంచినందుకు ప్రిన్సిపాల్ సిహెచ్ లీలా శ్రీదేవిని అభినందించారు. జనరల్ అడ్మిషన్లు పెంచాలని సూచించారు. ఉత్తీర్ణతా శాతం పెంపుదలకు కృషిచేయాలన్నారు. అధ్యాపకులు అందరూ చక్కగా పనిచేసి సామర్లకోట జూనియర్ కళాశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

చెత్త కలెక్షన్ పరిశీలించిన డిపిఓ

విశాలాంధ్ర - కరప : కరప మండలం పాతర్లగడ్డ గ్రామంలో డిపిఓ రవికుమార్ పర్యటించి తడి పొడి చెత్తలను వేరుచేసి కలెక్షన్ చేయడం పనితీరును పరిశీలించేందుకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి క్లాప్ మిత్ర సేకరణను వేరువేరుగా సేకరించి వాటిని ఎస్‌డబ్ల్యూపిఎస్ కేంద్రాలకు తరలించి కంపోస్టు ఎరువులు తయారు చేసి సంపద సృష్టించాలని తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి డిపిఓ పర్యటనలో పాల్గొని పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు.

వరినాట్లపై జాగ్రత్తలు పాటించాలి

వ్యవసాయ అధికారి గాంధీ

విశాలాంధ్ర - శంఖవరం : శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగం గా వ్యవసాయ అధికారి పి గాంధీ రైతులకు పలు సూచనలు చేశారు. వరినాట్లలో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. వరి నారుమళ్లను, వరి నాట్లను రైతులతో పరిశీలించి సూచనలు సలహాలు ఇచ్చారు. ఉద్యాన సహాయ కులు గోవింద రాజులు, రైతులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నిమ్మకాయల చినరాజప్ప

విశాలాంధ్ర - సామర్లకోట : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సామర్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్గీయ సూరపురాజు జై బార్గవ్ జ్ఞాపకార్థం రైతు సంఘ నాయకులు కంటె బాబు సూచనల మేరకు తల్లి తండ్రులు సుమారు 4 లక్షల రూపాయలతో బోజన శాల, ఆర్వో ప్లాంట్‌ను నిర్మించగా బుధ వారం జై భార్గవ్ జన్మదినం పురస్కరించుకుని రాజప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాయుడు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజప్ప ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో సమస్యలు ఏమైనా ఉంటే లిఖిత పూర్వకంగా తనకు అందచేస్తే విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థినుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని భోజనశాల మరియు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసిన కంటె బాబును ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే రాజప్పకు, కంటె బాబుకు పాఠశాల సిబ్బంది, ఏఎంసి వైస్ చైర్మన్ పచ్చకుల లోవ రాజు, కమిటీ నాయకులు పూలమాలలు దుస్సాలువలతో పాఠశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు రాజా సూరిబాబు రాజు, కంటె బాబు, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, అందుగుల జార్జి చక్రవర్తి, దాట్ల శ్రీను, ఎంఎంసీ కమిటీ వైస్ చైర్మన్ పచ్చాకుల లోవరాజు, ఏంఈఓలు శివరామ కృష్ణయ్య, పుల్లయ్య, నూతలపాటి అప్పలకొండ, ఉపాధ్యాయులు హనుమంత్ రావు, లక్ష్మణ్ దొర, గురుప్రకాశ్,ఎస్ఎంసికమిటీసభ్యులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. మండలంలోని తూరంగి గ్రామం నుండి కరప మండలం వేళంగి గ్రామం వరకు పంతం నానాజీ ఆధ్వర్యంలో 300 పైగా వచ్చిన ట్రాక్టర్లతో రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్య మంత్రి చంద్ర బాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు లకు అండగా నిలిచి, ఇచ్చిన హామీ ప్రకారం మొదటి విడతగా అన్నదాత సుఖీభవ నిధులు జమ చేసినందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, మాజీ మంత్రి వర్యులు చిక్కాల రామ చంద్ర రావు, టీడీపీ రూరల్ కో కో ఆర్డినేటర్ కట కం శెట్టి బాబీ, టీడీపీ నాయకులు నూరుకుర్తి వెంకటేశ్వర రావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంక టేశ్వరరావు, కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లా బత్తులఅప్పారావు, కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రాజా, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్, ప్రకాష్ గౌడ్, బీజేపీ నాయకులు రంభాల వెంకటేశ్వర రావు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి కూటమి నాయకులు, శ్రేణులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

చిలువూరి సతీష్ రాజును పరామర్శించిన ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర - రావులపాలెం : రైతు సంబరాల్లో ఎద్దు బెదరడంతో ఎద్ల బండి పైనుంచి కింద పడి గాయాల పాలైన జిల్లా తెలుగు యువత అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజును ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆకుల రామకృష్ణ రావులపాలెం బలరామిరెడ్డి ఆసుపత్రిలో పరామర్శించారు. సతీష్ రాజుకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన డాక్టర్లకు సూచించారు.

కాకినాడ జిల్లాలోనే పెదపూడికి చర్యలు

విశాలాంధ్ర - పెదపూడి : నియోజకవర్గం పర్యటనకు వచ్చిన మంత్రి సత్య కుమార్ యాదవ్ ని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కలిసి పెదపూడి మండలం కాకినాడ జిల్లాలోనే కొనసాగించాలని మెమొరాండం సమర్పించారు. పెదపూడి మండలం భౌగోళికంగా కాకినాడకు స్వల్ప దూరంలో ఉంటుందని అదే రాజమండ్రికి సుమారు 70 నుండి 80 కిలోమీటర్ల దూరంలో ఉంటుందని దీనివలన పెదపూడి మండల ప్రజలు రాజమండ్రి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి తన లేఖ ద్వారా సత్య కుమార్ యాదవ్‌కి తెలిపారు. పెదపూడి మండలం కాకినాడ కనిష్ఠంగా 4 కిలోమీటర్లు గరిష్ఠంగా 15 కిలోమీటర్లు మాత్రమే ఉండటం వల్ల వారందరికీ సౌలభ్యంగా ఉంటుందనే భావన ప్రజలందరిలో ఉందని గత వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వంలో అన్ని పార్టీలు పెదపూడి మండలాన్ని కాకినాడ జిల్లాలో కలపవలసిందిగా ఒత్తిడి చేయడం ఆ మేరకు ఆ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి ఆ లేఖలో పేర్కొన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని మార్చినట్లయితే దాని ప్రభావం కూటమి పార్టీలపై పడే అవకాశం ఉందని కావున క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించి పెదపూడి మండలాన్ని కాకినాడ జిల్లాలోనే ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి మంత్రి ను కోరుతూ లేఖను అందించారు.

ఎంపీ ఉదయ్‌తో బీసీ సంఘాల నాయకులు భేటీ

విశాలాంధ్ర - కాకినాడ : గత వైసిపి ప్రభుత్వానికి భిన్నంగా రాష్ట్రంలో బీసీ, మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేప డుతుందని తెలుగు జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, బీసీ నాయకులు పెద్దిశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన కాకినాడ జిల్లాకు చెందిన బీసీ, మత్స్యకార సంఘాల నాయకులతో కలిసి కాకినాడ క్యాంప్ కార్యాలయంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు బీసీల సంక్షేమంపై ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌తో చర్చించారు. అలాగే మత్స్యకారుల సంక్షేమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌లు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని కొనియాడారు. మత్స్యకారులకు సబ్సిడీపై బోట్లు అందించడంతో పాటు, కోతకు గురవుతున్న ఉప్పాడ తీర ప్రాంతాన్ని రక్షించేందుకు శాశ్వత పరిష్కారంగా రక్షణ గోడ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.323 కోట్లు నిధులు, ఉప్పాడలో చేనేత కార్మికుల సంక్షేమానికి రూ.15 కోట్లు, మంజూరుపై హర్షం వ్యక్తం చేశారు. గత పాలకులకు భిన్నంగా బీసీ, మత్స్య కారుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్న కూటమి ప్రభుత్వానికి, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని బీసీ సంఘాల నాయకులు తెలిపారు.

సభా వేదిక ప్రారంభం

విశాలాంధ్ర - కొత్తపేట : మండలంలోని మోడేకుర్రు ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్‌గా పనిచేస్తున్న సుతాపల్లి నాగ ఉమా కొప్పిలింగేశ్వరరావు ఆయన సొంత నిధులు రూ.5 లక్షలతో సుతాపల్లి వారి లక్ష్మీ కొప్పిలింగేశ్వర కళా వేదికను నిర్మించారు. దానిని బుధవారం ఆయన మాతృమూర్తి నాగమణి చేత రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేయించారు. అనంతరం సర్పంచ్, గ్రామస్తులు శాలువతో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుడుపూడి రామలక్ష్మి వెంకటేశ్వరరావు, జక్కంశెట్టి చంటి, రెడ్డి శ్రీను, డాక్టర్ పి కృష్ణారావు, తమ్మన వెంకటరత్నం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వేశ్వర సీతారామ చంద్రమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేహాంజనికి గవర్నర్ ఆహ్వానం

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కార్యాలయం నుండి ఎట్ హోమ్ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వాన పత్రం అందుకున్న కాకినాడ జిల్లా ప్రతిభావంతురాలు యాళ్ళ నేహాంజని విశేష గౌరవం పొందింది. రాష్ట్ర గవర్నర్ ఆతిథ్యంతో ఆగస్టు 15న సాయంత్రం 5 గంటలకు విజయవాడ రాజ్ భవన్‌లో జరగనున్న ఈ ప్రత్యేక కార్యక్రమానికి స్టూడెంట్ టాపర్స్ విభాగంలో నేహాంజనిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ఆమెకు సన్మానం నిర్వహించగా, నేహాంజని తన విద్యలో సాధించిన విజయాన్ని గుర్తిస్తూ ప్రశంసలు అందించారు. నేహాంజని ఇటీవల జరిగిన విద్యా ఫలితాలలో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానంలో నిలిచింది. అధికారులు మాట్లాడుతూ, నేహాంజని విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని. ఈ ఆహ్వానం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.

నేటి నుంచి శ్రీశక్తి పథకంలో మహిళలకు ఉచిత బస్సు

విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశముల ప్రకారము "స్త్రీ శక్తి పథకము"లో భాగముగా బాలికలకు, మహిళలకు, ట్రాన్స్ జెండర్‌లకు ఉచిత బస్సు ప్రయాణం (ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఎక్కడ నుండి ఎక్కడికైనా) 15వతేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుచే ప్రారంభింపబడి (సా.05.00 గం) అమలుపరచబడుతుంది. ఉచితబస్సు ప్రయాణాన్ని అనుమతించు బస్సులు : పల్లెవెలుగు అల్ట్రా పల్లెవెలుగు. ఎక్స్‌ప్రెస్ ఆర్డినరీ మెట్రో ఎక్స్‌ప్రెస్ కేంద్ర, లేదా రాష్ట్ర ప్రభుత్వం వారిచే జారి చేయబడిన ఏదైనా గుర్తింపు కార్డ్‌ను చూపించ వలెను. ఉచిత బస్సు ప్రయాణం ఈ క్రింది బస్సులలో అను మతించబడదు. నాన్ స్టాప్ సర్వీసులు అంతర రాష్ట్ర సర్వీసులు కాంట్రాక్ట్ కేరేజి సర్వీసులు టూర్ ప్యాకేజి సర్వీసులు సప్తగిరి ఎక్ష్ ప్రెస్ అల్ట్రా డీలక్స్ సూపర లగ్జరీ స్టార్ లైనర్ అన్ని ఎసి బస్సులు డా బిఆర్ అంబే ద్కర్ కోనసీమ జిల్లాలో 183 బస్సులలో, 66 రూట్లలో, 1288 ట్రిప్పులు అందుబాటులోకి రానున్నాయి. అర్హులైన వారందరూ ఈ పథకమును వినియోగించుకొని విజయ వంతం చేయవలసినదిగా జిల్లా ప్రజా రవాణా అధికారి కోరారు.

రాజోలు ఎంపీపీగా శ్రీదుర్గ

-ఎంపీపీ ఎన్నికకు డుమ్మా, కొట్టిన వైసీపీ ఎంపీటీసీలు

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలుగా తెలుగుదేశం పార్టీకి చెందిన పొన్నమండ ఎంపీటీసీ సభ్యులరాలు కడలి శ్రీదుర్గ బుధవారం ఏకగ్రీవకంగా ఎన్నికయ్యారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పటిష్ట బందోబస్తు ఉత్కంఠ మధ్య జేసీ నిశాంతి ఆధ్వర్యంలో ఎన్నిక కొనసాగింది. రాజోలు ఎంపీపీ ఉన్న కేతా శ్రీనివాస్ ఆకస్మిక మరణంతో అతని స్థానంలో నూతన ఎంపీపీగా బీసీ రిజ ర్వుడు కావడంతో శ్రీదుర్గను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజోలు మండల పరిషత్‌కు 20 ఎంపీటీసీలకు టీడీపీ 8, జనసేన 5, వైసీపీ 5, స్వతంత్రులు ఇద్దూ ఉండగా వైసిపికి చెందిన ఎంపీటీసీలు ఎన్నికలలో పాల్గోనకుండా గైర్హాజరు అయ్యారు. వైసీపీ ఎంపీటీసీలు గైర్హాజరు అయినప్పటికీ కోరం పూర్తవ్వడంతో ఎన్నిక ప్రక్రియ ప్రారంభం కాగా కడలి శ్రీదుర్గ కూటమి ఎంపీపీ అభ్యర్థిగా ఒక్కరే నామి నేషన్ వేసారు. ఆ నామినేషన్‌ను వైస్ ఎంపీపీ పొలమూరి శ్యాంబాబు బలపరిచారు. దీంతో ఎంపీపీగా శ్రీదుర్గా ఎక గ్రీవకంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బొజ్జ రాజు ప్రకటించారు. నియమక పత్రం అందుకున్న ఎంపీపీ చేత ఏఓ సత్యనారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా రాజోలు ఎంపీపీగా ఎన్నికైన శ్రీదుర్గ మండల పరిషత్ విధులు సక్రమం గా నిర్వహిస్తు, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పనిచేయాలని ఎంపీటీసీలకు అందుబాటులో ఉంటూ మండల అభి వృద్ధికి కృషిచేయాలన్నారు. అనం తరం ఎమ్మెల్యే దేవ వం"ప్రసాద్, ఎమ్మెల్సీ రాజశేఖరం నూతన ఎంపీపీకి అభి నందనలు తెలిపారు. అనం తరం నూతన ఎంపీపీ మాట్లా డుతూ మండల అభివృద్ధికి అందరూ సహకరించాల న్నారు. నూతన ఎంపీపీకి డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీను, పెద్ద పురం నియోజకవర్గ పరిశీల కులు బోళ్ల వెంకట రమణ, మండల కార్యదర్శి చాగంటి స్వామి, మోకా పార్వతి, మంగెన నానీ కూటమి నాయు కులు అభినం దనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటే శ్వరావు, తహశీల్దార్ భాస్కర్, వైస్‌ఎంపిపి ఆనందరాజు, ఎంపిటిసిలు, పాల్గోన్నారు.

ఎమ్మెల్యే బండారుకు త్రుటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - రావులపాలెం : అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు లబ్ధి చేకూరడంతో ఆలమూరులో రైతులు నిర్వహిస్తున్న రైతు సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు త్రుటిలో ప్రమాదం నుండి బయటపడ్డారు. ఎంతో వైభవంగా ఘనంగా రైతులు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఆయన ఎడ్ల బండి పై ప్రయాణిస్తుండగా బెలూన్ పేలడంతో ఎద్లు బెదిరి కంగారు పడడంతో బండి పై నుండి అందరూ కింద పడ్డారు. బండి పై ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే బండారి సత్యానందరావు, ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు తదితరులకు స్వల్ప గాయాలయ్యాయి. స్వల్ప ప్రమాదం నుండి ఎమ్మెల్యే బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నట్లు అయింది. ఎంతో ఆనందంగా జరుగుతున్న ఈ సంబరాలు ఒక్క క్షణం అలజడికి గురైనారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు రక్త పరీక్షలు

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఏఆర్‌టి పని చేస్తున్న కౌన్సెలర్స్‌కు హెచ్‌ఐవి, వ్యాధిగ్రస్తులను గుర్తించుట రక్త పరీక్షల నిర్వహణ అనే అంశం పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అదనపు డిఎం అండ్ హెచ్‌ఓ భరత లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్‌ఐవి పరీక్షల శాతం పెంచాలని, ప్రతీ హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుని నుండి నలుగురి బాగస్వాములను గుర్తించి, వారికి హెచ్‌ఐవి పరీక్షలు నిర్వహించి, వారి నుండి వేరొకరికి హెచ్‌ఐవి వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా ఐ ప్రభాకరరావు, జిల్లా లెప్రసి ఎయిడ్స్, టీబీ అధికారి ఆదిలింగం గంటల, క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్, ఏ హరినాధ కుమార్, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్, జాన్ ప్రోగ్రామ్ కొ-ఆర్డినేటర్, విహెచ్ ఎస్ బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణ జూనియర్ కళాశాలలో అగ్ని ప్రమాదం

- షార్ట్ సర్క్యూటే కారణమా?
- గోప్యంగా ఉంచిన యాజమాన్యం
- విలేకరుల పై సిబ్బందిదురుసు ప్రవర్తన
- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఏమిటంటున్న ఏఐ ఎస్ఎఫ్ , ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : ప్రయివేటు కళాశా లల పని తీరుపై అధికారులు ఎన్ని ఉపన్యాసాలిచ్చినా అవి కళాశాలల యాజ మాన్యాలకు చెవికి ఎక్క డం లేదన్నది అనేక సంఘటనలు రుజువు చేస్తున్నాయి. కార్పోరేట్ కళాశాలల యాజమాన్యాలు లక్షలకు లక్షలు విద్యార్థుల దగ్గర నుంచి ఫీజులు వసూలు చేస్తున్నా , విద్యార్థుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవడం లేదు. తాజాగా స్థానిక మోడల్‌కాలనీలో ఉన్న నారాయణ జూనియర్ కళాశాలలో బుధవారం ఉదయం ఏడున్నర గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సెల్లార్ లో ఉంచిన యువర్ హెూమ్స్‌కు సంబంధించిన ఫర్నిచర్ మొత్తం దగ్ధమైంది. ఈ మంటలు అదుపుచేయదానికి అగ్ని మాపక సిబ్బందికి చాలా సమయం పట్టిందని సమా చారం. అయితే యాజమాన్యం ఈ విషయాన్ని గోప్యంగా ఉం చింది. ఈ అగ్ని ప్రమాద వివరాలను తెలియనివ్వ కుండా తగిన చర్యలు తీసుకుంది. ఈ ప్రమాదం జరుగుతున్న సమ యంలో విద్యార్థులు కళాశాలకు చేరుకున్న తరువాత , ప్రమాద వశాత్తు ఇబ్బందులకు గురు వుతారన్న ఉద్దేశ్యంతో అప్పటికప్పుడు కళాశాలకు సెలవు ప్రకటించారు. జాతీయ రహదారికి అత్యంత సమీపంలో ఉన్న ఈ కళాశాలలో, సదరు సంస్థ యాజమాన్యం ఒక టవ ఫ్లోర్ నుంచి ఐదవ ఫ్లోర్ వరకు కళాశాల, హాస్టల్ లను నడుపుతుంది. విద్యార్థుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకోని ఆ సంస్థ కళా శాల కాంపౌండ్ వాల్ బయట ప్రాంగణంలో ప్రభుత్వ స్థలంలో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసింది. ఈ ట్రాన్స్‌పార్మర్ కు ఎలాంటి భద్రత చేయకుండానే గాలికొదిలేసిన యాజ మాన్యం అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు పాటించా ల్సిన భద్రతా చర్యలు కూడా తీసుకోలేదు. ఈ కళాశాల సెల్లార్‌ను పార్కింగ్‌కి ఉపయోగించాలి. కానీ దీని సెల్లార్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఫర్నిచర్ వస్తువులు ఉంచారు. స్కూళ్ళు, కళాశాలలకు అనుమతులు ఇచ్చేముందు అన్నికో ణా లలో ఆలోచించి అనుమతులు ఇవ్వాలి. కానీ ఈ సంఘ టనతో అధికారులు ఆ విషయాలను గాలికొదిలేశారని సర్వత్రా నిరసన వినిపిస్తోంది. జరగరానిది ఏదైనా జరగలేదు కానీ, ఏదైనా జరిగి ఉంటే విద్యార్థులకు బాధ్యత ఎవరు వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

ప్రమాద సంఘటన గోప్యంగా ఉంచడంపై పలు అనుమానాలు :

యాజమాన్యం తన కళాశాలలో జరిగిన అగ్ని ప్రమాద సంఘటనను గోప్యంగా ఉంచడం పై పలు అనుమానాలకు తావిస్తుంది. ఈ కళాశాలలో విద్యార్థుల భద్రత కోసం అసలు ఫైం సేఫ్టీకి సంబంధించి ఎలాంటి చర్యలు తీసు కోలేదని తెలుస్తోంది. పైగా ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా ట్రాన్స్ ఫార్మర్ ని కళాశాల బయట పెట్టి విద్యా ర్థుల ప్రాణాలతో చెలగాట మాడుతోంది. ఈ ప్రమాదంలో విద్యార్థులెవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగనప్పటికీ, కళాశాల యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో ఏ మేరకు చెలగాట మాడుతుందో తెలుస్తోంది.

విలేకరులను బెదిరించిన కళాశాల సిబ్బంది :

ఈ విషయం తెలుసుకుని మీడియా ప్రతినిధులు కళా శాల ప్రాంగణానికి వెళ్ళి వివరాలు సేకరిస్తుండగా, కళా శాల యాజ మాన్యానికి చెందిన ఓ వ్యక్తి (ఏజీఎం) విలేక రులపై దురుసుగా ప్రవర్తించారు. ఒకానొక దశలో విలే కరుల మీద చేయి చేసుకోవడానికి కూడా ప్రయత్నించారు. తమ కళాశాలలో ఏమీ జరగలేదని, రాద్ధాంతం చేస్తు న్నారని, వెంటనే అక్కడ నుంచి వెళ్ళిపొమ్మని బెదిరించారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వద్దు : నారాయణ కళాశాలలో ఈ సంవత్సరమే ఇక్కడ కళాశాలను ప్రారం భించారు. అయితే ఒక కొత్త కళాశాలను ప్రారంభించి నపుడు ఆ భవనానికి సంబందించి ఫైర్‌సేఫ్టీగాని, ఇతర విషయాలలోగాని అన్ని అనుమతులు తీసుకోవాల్సిన అవ సరం ఉంది. చిన్న షార్ట్ సర్క్యూట్ కి మొత్తం సెల్లార్ లో ఉన్నమొత్తం పర్నీచర్ అంతా దగ్ధమైంది. ఇక్కడ ఫైర్ సెఫ్టీకి సంబందించి అన్ని జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఎందువల్ల అగ్ని ప్రమాదాన్ని అదుపు చేయలేక పోయారని భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రశ్నిస్తుంది. అలాగే, ఎప్పుడో ఒకసారి ఫైర్ సేఫ్టీ అనుమతులు తీసుకుని వాటిని రెన్యువల్ చేసే పరిస్థితి కూడా నేడు లేదని, ఇలాంటి విషయాలపై చర్యలు తీసుకోవాలని ఏఐ ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపూడి సునీల్, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా డిమాండ్ చేశారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్‌ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీ మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి. అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
సురేష్ సీహెచ్ (రుణగ్రహీత), శ్రీమతి మహా సరస్వతి చిలుకూరి (సహ రుణగ్రహీత) LP0000000020778	13-జూన్-25/ తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 11-జూన్-25నాటికి రూ.1761551/-	తూర్పుగోదావరి రిజిస్ట్రేషన్ జిల్లా , రాజానగరం ఎస్.ఆర్.ఓ, భూపాలపట్నం గ్రామంలో ఆర్.సి.సి భవనంతో ఉన్న భూమి "తూర్పుగోదావరి జిల్లా , రాజానగరం సబ్ రిజిస్ట్రీ, రాజానగరం మండలం, భూపాల పట్నం గ్రామ పంచాయతీ, భూపాల పట్నం గ్రామం"లో దగ్గరి డోర్ నం. 1-125 ,డోర్ నం. 1-157) ఆధారంగా ఉన్న ఆర్‌సిసి భవనంతోపాటు 968 చదరపు గజాల స్థలం కొలత ప్లాట్/నిర్మిత ప్రదేశం కలిగియుండి దగ్గరి డోర్ నం. 1-125 (డోర్ నం. 1-157) ఆధారంగా ఉన్న ఆర్‌సిసి భవనం యొక్కస్థిర ఆస్తి మొత్తంగా. హద్దులు: ఉత్తరం: పంచాయతీరోడ్డు-52', దక్షిణం: పంతం సూర్యారావు యొక్క ఆస్తి -51'0", తూర్పు: ప్రభుత్వ రోడ్డు-78'.6" పడమర: పంతం పద్మ యొక్క ఆస్తి-75'

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/ లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/ లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 14.08.2025
ప్రదేశము: తూర్పుగోదావరి

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

వెండితెరపై నవ్వుల రేడు రేలంగి

- మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర – రాజమహేంద్ర వరం: తెలుగు సినిమా హాస్యానికి పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య మకుటం లేని మహారాజు అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. హాస్య నట చక్రవర్తి, పద్మశ్రీ అవార్డు గ్రహీత కీ.శే. రేలంగి వెంకట్రామయ్య 115వ జయంతి పురస్కరించుకొని బుధవారం రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ వద్ద కందుల దుర్గేష్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగు తెరపై చెరగని నవ్వుల సంతకం, వెండితెరపై నవ్వుల రేడు రేలంగి అని ఆయన ప్రస్థానాన్ని మంత్రి దుర్గేష్ మననం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు చిత్రసీమ నవ్వుల వనంలో వాడని పువ్వు హాస్యనట సామ్రాట్ రేలంగి అని కొనియాడారు. హాస్యం పండించడంలో ఆయనకు ఆయనే సాటిగా పేరు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. వందలాది చిత్రాల్లో కీలక పాత్రలు పోషించి వెండితెరను ఏలిన హాస్యపురాజు రేలంగి అని కీర్తించారు. తెలుగు సినిమా హాస్య కుటుంబ వంశవృక్షాన్ని వివరిస్తే మొదటి స్థానం రేలంగిదేనన్నారు. తనదైన నట వైదుష్యంతో ప్రేక్షకులను నవ్వించిన రేలంగి చిరస్మరణీయుడని మంత్రి దుర్గేష్ అన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర – కాకినాడ, రామచంద్రపురం : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు వెంకట్ ఆధ్వర్యంలో విద్యార్థులు రావులపాలెం ఏఐటీయూసీ ఆఫీస్ నుండి రామచంద్రపురం డాక్టర్ చెలికాని రామా రావు భవనం వరకు బైక్ ర్యాలీగా వచ్చారు. అనంతరం మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవల్లి గోపాలరావు పతాక ఆవిష్కరణ చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కు ఈ దేశాన్ని పాలిస్తున్న బ్రిటిష్ తెల్లదొరలను తరిమి కొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. ఆగస్టు 12-1936 ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి నేటికి 90 సంవత్సరాలు కావస్తుందని అన్నారు. విద్యార్థులు చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో అఖిల భారత విద్యార్థి సమాఖ్యతో కలిసి నడవాలి అని అన్నారు. నాయకులు రాము మాట్లాడుతూ చరిత్ర తెలుసుకోవడం ద్వారా మంచి భవిష్యత్తును నిర్మించగలమని, 90 ఏళ్ల పోరాటాలు ఎందరో విద్యార్థి నాయకులను ఉన్నతమైన స్థానంలో నిల బెట్టింది అని నేడు లాయర్స్‌గా, డాక్టర్స్‌గా, ప్రభుత్వ అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా ఉన్నారని అన్నారు. జిల్లా అధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థి సమస్యలపై అలుపెరగని పోరా టాలు చేస్తున్నామని విద్యార్థి హక్కుల సాధన లక్ష్యం గా శాస్త్రీయ విద్యా విధానం లక్ష్యంగా ముందుకు వెళ్తామని అన్నారు, విద్యార్థి సంఘాలను అణిచివే యాలనే ఆలోచనతో తీసుకువచ్చిన జీవోలను రద్దు చేయాలని, ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్‌లు విడుదల చేయాలని, జీవో77 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు రాబోయే కాలంలో నిర్వహించేందుకు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సందీప్, సతీష్, నూకన్న ప్రసాద్, కుమార్, విజయ్, సుహాస్, వినయ్, శ్యామ్, చిరు, ఉదయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ పేరుతో జీవితాలు అంధకారం చేసుకోవద్దు

- నన్నయ విద్యార్థులు విశ్వ పౌరులుగా ఎదగాలి
- తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్

విశాలాంధ్ర – రాజానగరం : బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు, ర్యాగింగ్ పేరుతో తమ జీవితాలను అంధకారం చేసుకోవద్దని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ అన్నారు. మండలంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నందు వర్సిటీ ఉపకులపతి ఆచార్య సత్తుపాటి ప్రసన్నశ్రీ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరగనున్న ర్యాగింగ్ వ్యతిరేక వారోత్సవ వేడుకలకు బుధవారం ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ తొలుత వర్సిటీ ప్రాంగణంలో మొక్కలు నాటారు.నన్నయ విగ్రహానికి పూల మాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి,జూనియర్ విద్యార్థులను శారీరకంగా, మానసికంగా బాధపెడుతూ ర్యాగింగ్ కు పాల్పడితే పోలీసు స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు.ర్యాగింగ్ అనేది ఇతరుల స్వేచ్ఛను భంగం చేస్తూ అవమాన పరచడం క్రిందే వస్తుందని అటువంటి దుష్కార్యాలకు విద్యార్థులు పాల్పడకూడదని హెచ్చరించారు. డ్రగ్స్ తీసుకొని జీవితాలను అనేక మంది పాడుచేసుకుంటున్నారని, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల జోలికి విద్యార్థులు పోవద్దని హెచ్చరించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన నన్నయ వర్సిటీ ఉపకులపతి ఆచార్య సత్తుపాటి ప్రసన్నశ్రీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ వ్యతిరేక వారోత్సవాన్ని జరుపుకుంటున్న నేపథ్యంలో ర్యాగింగ్ ఒక సంప్రదాయం కాదని, మానసిక రుగ్మతగా విద్యార్థులు గుర్తించాలన్నారు. విద్యార్థులు విజయం సాధించాలంటే ఐదు డి లతో సాధ్యమవుతుందన్నారు. డ్రీమ్స్, డైరెక్షన్, డిజైర్, డిసిప్లిన్, డెటర్మినేషన్‌తో ముందుకు సాగితే విజయం సాధించవచ్చునని తెలిపారు. అనంతరం మాదకద్రవ్య రహిత సమాజానికి కృషి చేస్తానని, ర్యాగింగ్ కు పాల్పడనని ఎస్పీ డి నరసింహకిషోర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. దీనిలో భాగంగా ఎస్పీ ని సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య ఎన్.ఉదయ భాస్కర్,లీగల్ ఆఫీసర్ నందెపు నాగేంద్రరావు, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన

11 మంది పోలీసులకు సేవా పతకాలు

- ఇరువురు ఉగాది ఉత్తమ సేవా పురస్కారాలకు ఎంపిక

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ప్రతి ఏడాది విధి నిర్వహణలో సమాజంలో ప్రజలకు ఉత్తమ సేవలందించిన పోలీసు అధికారులను ప్రభుత్వం గుర్తించి వివిధ సేవా పతకాలతో అభినందిస్తుంది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది అందించే ఉగాది ఉత్తమ సేవా పురస్కారానికి ఏలూరు జిల్లాకు చెందిన ఇరువురు హెడ్ కానిస్టేబుళ్లు ఎంపిక య్యారు. అదే విధంగా మరో 9మంది సేవా పురస్కారాలకు ఎంపిక కావడం పై ఏలూరు జిల్లా ఎస్పీ కే.ప్రతాప్ శివ కిషోర్ అభినందించారు. సేవాభావంతో పనిచేస్తే ప్రభుత్వం ప్రజలు గుర్తిస్తారనడానికి ఇదే నిదర్శనమని ఎస్పీ అన్నారు. ఏలూరులోని డిసిఆర్బిలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.శ్రీనివాస్, జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ పి.నాగులను ప్రభుత్వం ఉగాది ఉత్తమ సేవ పతకాలతో సత్కరించింది. అదేవిధంగా నిడమర్రు సిఐ మాగంటి వెంకట సుభాష్, ఏలూరు జిల్లా ఆర్ఐ జీవిస్పిఏ. భవన్ కుమార్, నూజివీడు రూరల్ సీఐ కొప్పిశెట్టి రామ కృష్ణ, దెందులూరు పీఎస్ హెడ్ కానిస్టేబుల్ నందిగాం వెంకట రంగ సత్యనారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ టి.కృష్ణ రావు, ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎం వెంకటేశ్వరరావు, ఏలూరు జిల్లా డిఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పి.చిట్టిబాబు, చింతలపూడి పిఎస్ కానిస్టేబుల్ ఎన్.సురేష్, టీ.నర్సాపురం పిఎస్ కానిస్టేబుల్ ఆడమిల్లి నాగబాబులను ప్రభుత్వం సేవా పతకాలతో సత్కరించింది. భవిష్యత్తులో కూడా జిల్లా పోలీసులు ఇదే స్ఫూర్తితో అంకిత భావం, క్రమశిక్షణతో ప్రజల భద్రత కోసం నిరంతర కృషి చేసి ప్రభుత్వం నుండి మరిన్ని గుర్తింపు పతకాలు పొందాలని ఎస్పీ కిషోర్ ఆకాంక్షించారు.

ఈ-పంట నమోదును వేగవంతం చేయాలి

జేసీ టి.రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర – గణపవరం : మండలంలోని కేశవరం గ్రామంలో బుధవారం ఖరీఫ్ 2025 ఈ-పంట డిజిటల్ క్రాప్ బుకింగ్ నమోదు కార్యక్రమమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ-పంట నమోదు ఎలా చేస్తున్నారు. రైతులు సహకరిస్తున్నారా అని ఆరా తీశారు. సర్వే నెంబర్లు ఉన్న పొలాలకు 20 మీటర్లు దగ్గర్లోకి వెళితే గాని ఈ పంట నమోదు అవ్వడం లేదని వ్యవసాయశాఖ సిబ్బంది జాయింట్ కలెక్టర్ కి వివరించారు. ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఈ పంట నమోదును వేగవంతముగా పూర్తి చేయాలని ఆదేశించారు. పంట సాగు వివరాలుతో పాటుగా ఈ పంట క్వాలిటీతో కూడిన ఫోటోలను తీయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడారు ప్రభుత్వం అన్నదాతలకు అన్ని రకాలుగా ఆదుకోవటానికి చర్యలు తీసుకోంటుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు బీమా సౌకర్యాలు పొందాలంటే ప్రతి ఒక్క రైతు సమీపంలోని రైతు సేవా కేంద్రమునకు వెళ్లి ఈ పంట నమోదును చేసుకోవాలని అన్నారు. రైతులు పంట పొలాల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయుటకు అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రస్తుత తరుణంలో మనకు ఉపయోగపడే వరి పంటలను రైతులు సాగు చేయాలని తద్వారా గిట్టుబాటు ధరతో పాటు రైతులు కు లాభసాటిగా ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ ఎస్ ప్రసాద్, ఆర్ ఎస్ కె లు స్వరూప, కుసుమాకరు, సంజీవ్, వీఆర్ఓ ఎన్ కేశవమూర్తి, రైతులు, దండు గజపతి రాజు, యాళ్ళపెద్దిరాజు, దండు రామచంద్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

మహిళ కారాగారాన్ని సందర్శించిన సివిల్ జడ్జి శ్రీలక్ష్మి

విశాలాంధ్ర – రాజమహేంద్ర వరం : తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీలక్ష్మి బుధవారం రాజమహేంద్రవరం కేంద్ర కారాగారాన్ని ప్రత్యేక మహిళ కారా గారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆహార ప్రమాణాలు, ఇతర సదుపా యాలను పరిశీలించారు. కారాగారం లోని ఖైదీలతో, ఖైదీల కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలను ఆరా తీశారు. ఖైదీల తరపున ఉచితంగా వాదించేందుకు న్యాయవాదులు కావాలన్నా, బెయిల్ పిటిషన్లు దాఖలు చేయా లన్నా, పై కోర్టుల్లో అప్పీలు వేయాలన్నా లేదా మరే ఇతర న్యాయ సహాయం కావాలన్నా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సహకరిస్తుందని ఆమె తెలిపారు. అందుకు తమ అర్జీలను సంస్థ నియమించిన పారా లీగల్ వాలంటీర్ల ద్వారా అందించాలని సూచించారు. అలాగే ముద్దాయిలు, ఖైదీల కోసం పనిచేస్తున్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సేవలను వినియోగించు కోవాలని కోరారు.

12 మంది బాలలను తల్లిదండ్రులకు అప్పగింత

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జిల్లాలో ఆపరేషన్ ట్రేస్ ద్వారా 12 మంది బాలలను తల్లి దండ్రులకు అప్పగించినట్లు ఏలూరు జిల్లా ఎస్పీ కే.ప్రతాప్ శివ కిషోర్ చెప్పారు. ఎంతో మంది తల్లి దండ్రుల నుండి తప్పిపోయి హోమ్‌లో ఉంటున్న వారిని కూడా ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమంలో ద్వారా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బాల లను కుటుంబ సభ్యులకు అప్పగించామని చెప్పారు. బుధవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఏఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు తో కలిసి ఎస్పీ కిషోర్ వివరాలు వెల్లడించారు. ఆపరేషన్ ట్రేస్ ద్వారా తప్పిపోయిన బాల బాలికలు మరియు చాలా కాలం నుండి వసతి గృహాలు, ప్రభుత్వ హోమ్స్, ఎన్జీవో హోమ్స్ లలో ఉంటున్న బాల బాలికలను గుర్తించి వారి కుటుంబ సభ్యుల సమా చారాన్ని శక్తి టీం, మహిళా పోలీసులు సేకరించా మన్నారు. ఇందులో భాగంగానే శక్తి టీం శని వా రపు పేటలోని ప్రభుత్వ బాలల హోమ్‌లో ఉన్న పిల్లలతో ఏఎస్పీ సూర్యచంద్రరావు, డిఎస్పి శ్రావణ్ కుమార్, మహిళ పోలీస్ స్టేషన్ సీఐ సుబ్బారావులు

ఆశ్రయం పొందుతున్న 12 మంది బాలల నుండి వివరాలు సేకరించారన్నారు. ఇదే హోమ్ లో సు మారు 2 సంవత్సరాల, 2 నెలల నుండి తల్లి, తండ్రి సమాచారం తెలియకుండా ఉంటున్న బాలి కలను గుర్తించి వారి ఆచూకీ విచారణ చేసి తల్లి దండ్రులను రప్పించి నలుగురు బాల బాలికలను సురక్షితంగా అప్పగించినట్లు చెప్పారు. అలాగే మరోబాలుడు రెండు సంవత్సరాలుగా ఏలూరు బాలుర హోమ్‌లోనే ఉంటున్నారని, అయితే శక్తి టీం ఆపరేషన్ ట్రేస్ లో భాగంగా అమలాపురంలో వీరి తల్లిదండ్రులను గుర్తించినట్లు చెప్పారు. మరొక బాబు తండ్రి మర ణించగా తల్లి వేరొక వ్యక్తిని వివాహం చేసు కోవడంతో ఆ బాబును రెండున్నర సంవత్సరాల క్రితం చెన్నై ప్రాంతంలో పెంపకానికి పంపించినట్లు వివరించారు. అయితే ఆ తర్వాత అబ్బాయి అక్కడ నుండి పారిపోయి వచ్చేయడంతో చెన్నైలోని చైల్డ్ లైన్ హోమ్ లో దాదాపు 5 నెలలు ఉంచి ఆ తర్వాత చెన్నై సిడబ్ల్యుసి ద్వారా ఈ బాబుని విచా రించి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పరిసర ప్రాంతానికి చెందిన బాలుడిగా గుర్తించి ఏలూరు సిడబ్ల్యుసికి 2024వ సంవత్సరంలో పంపినట్లు చెప్పారు. అయితే అప్పటి నుండి ఈ బాలుడిని సంరక్షిస్తూ బంధువులు గురించి భీమవరం పరిసర ప్రాంతాలలో విచారించగా బాలుడికి సంబంధించిన అక్క, అన్నయ్య, పిన్ని, బంధువులందరూ కూడా ఉన్నట్లు గుర్తించారు. దీంతో బాలుడిని సిడబ్ల్యుసి ద్వారా ఎస్పీ కిషోర్ ఆధ్వర్యంలో బంధువులకు అప్పగించినట్లు వివరించారు. ఈ విధంగా ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో, తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా తల్లిదండ్రులకు దూరమైన బాలబాలికలను అప్పగించినట్లు ఎస్పీ కిషోర్ వివరించారు. త్వరలోనే మిగిలిన బాల బాలికల తల్లిదండ్రుల వివరాలను సేకరించి వారిని కూడా సురక్షితంగా కుటుంబ చెంతకు చేరుస్తామని ఎస్పీ స్పష్టం చేశారు.